

# మనం

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 3, ఆగస్టు 2025

6 పేజీలు




రైతుల కష్టం తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం..

## రైతులకు అండగా నిలబడే నాయకుడు చంద్రబాబు..

**చిత్తూరు శ్రీమంతుడు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**పండగ వాతావరణం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ యోజన ప్రారంభోత్సవ కార్యక్రమం**



(చిత్తూరు,మనం న్యూస్) : రైతు కుటుంబంలో పుట్టిన నాయకుడు.. రైతుల కష్టం తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మాత్రమేనని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్రంలోని రైతుల కష్టాలు తీర్చడానికి.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.20వేలులో మొదటి దఫా రూ.7వేలు రైతుల ఖాతాల్లో "అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన" నిధులు జమ చేసినట్లు చెప్పారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ యోజన" కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ పుట్టిందే రైతులు, పేద ప్రజల కష్టాలు తీర్చడానికేనని... రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయాన్ని, యాంత్రీకరణను ప్రోత్సహించే ఉద్దేశంతో గతంలోనే డ్రిప్ ఇరిగేషన్ పరిచయం చేశారని, యంత్రాలను రైతులకు అందుబాటులోకి తెచ్చారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మామిడ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రూ.4వేలు టన్నుకు రాయితీ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. మామిడి రైతులకు అన్యాయం చేయాలని జిల్లాలోని కొంతమంది కుట్రలు పన్నారని, పరిశ్రమల యాజమాన్యాలను బెదిరించారని, అయినా ప్రభుత్వం రైతులకు న్యాయం చేసే దిశగా ముందడుగు వేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు మామిడి గుజ్జు పరిశ్రమల వారు తోతాపురికి కిలో రూ. 8 ఇవ్వాలన్నారు. రైతులకు అన్యాయం చేసే పరిశ్రమలపైన ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని.. అవసరమైతే కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే డీఎస్సీ పరీక్షలు నిర్వహణ, దీపం ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అమలు చేశామని, నేడు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం "శ్రీ శక్తి" ప్రారంభిస్తామన్నారు. కౌలు రైతులకు రెండు దఫాలుగా నిధులు అందజేయడం జరుగుతుందన్నారు. మిగిలిన హామీలను రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ నిధులు జమ చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని.. రైతులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి 20,658 రైతులకు సంబంధించి రూ.7.52 కోట్ల అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ నిధుల మెగా చెక్కును రైతులకు పంపిణీ చేశారు. ఇంతకుముందు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని తెదేపా, జనసేన, భాజాపా నాయకులు వివరించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, కూటమి నాయకులు సురేంద్ర కుమార్, సుబ్బానాయుడు, రఘు, కోదండ యాదవ్, శశికర్ బాబు, వెంకటేష్ యాదవ్, మోహన్ రాజ్, జయచంద్ర నాయుడు, అనురాధ, మోహన్, అట్లూరి శ్రీనివాసులు, ఆరణి కవిత, వ్యవసాయ శాఖ ఏడీ ఉమా, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్, ఏవో వేణుగోపాల్, ఎంపీడీవో శిరీష , తహశీల్దారు కులశేఖర్, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## అమ్మవారి సేవలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

తిరుచానూరు, ఆగస్టు 02 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కేంద్ర రోడ్లు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీటీడీ ఈఓ శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, బోర్డ్ సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, డిప్యూటీ ఈఓ హరేంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా రవాణా శాఖ అధికారి మురళీమోహన్, డిఎస్పి ప్రసాద్, తిరుచానూరు సీఐ సునీల్ కుమార్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశం సుసంపన్నంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.



**చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు మరియు యువతకు ఉపాధి అవకాశాలను కల్పించుటకు కంపెనీల ఏర్పాటు గురించి చర్చించిన గౌరవ ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం. థామస్ గారు ...!!!**

## అన్నదాత సుఖీభవతో రైతన్నలకు భరోసా

**సూపర్ సిక్స్ పథకాలను..... సూపర్ హిట్ గా అమలు చేస్తున్నాం**

**చంద్రగిరిలో అన్నదాత సుఖీభవ పండుగ.**




చంద్రగిరి: అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన పథకలతో రైతన్నలకు భరోసా కల్పిస్తు న్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు .కార్యక్రమాని కి విచ్చేసిన ఎమ్మెల్యేకి అధికారులు,కూటమి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యంయల్ఏ నాని మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను.... సూపర్ హిట్ గా అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పండగను రైతన్నలు ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారని అన్నారు. గత వైసిపి పాలకుల వల్ల రాష్ట్రం అధోగతిపాలై అప్పుల ఊబిలో కూరుకుపోయిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రైతు కుటుంబం నుంచి వచ్చిన వారైనందున,వారికి రైతుల కష్టాలు కన్నీళ్లు తెలుసు కాబట్టి వారి కష్టాలలో కొంత వరకైనా భాగం పంచుకోవడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల చర్యలు చేపట్టిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి, రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని చెప్పారు. వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అవటమే కాక,రైతులు కూడ సమస్యల వలయంలో చిక్కుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వానికి అన్నదాతల కళ్ళల్లో సంతోషం,వారి కుటుంబాల్లో ఆనందమే ఆశీర్వచనంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే నాని తెలిపారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతుల కష్టాలను గుర్తెరిగి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నదన్నరు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 26062 మంది రైతులకు 17.8578 కోట్ల రూపాయల లబ్ది చేకూర్చిందని వివరించారు.పార్టీలకు అతీతంగా,అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నామని చెప్పారు.అన్నదాతలను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ పథకంలో ఒక్కో రైతుకు సంవత్సరానికి మూడు విడతలగా 20 వేల రూపాయల నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులకు మెగా చెక్క్ ను అందించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ప్రసాద్ రావు, రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ రామ్మోహన్, సిడిఎంఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ గౌస్ బాషా, మండల పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ, మండల స్థాయి అధికారులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,మహిళలు రైతులు పాల్గొన్నారు.






## అన్నదాత సుఖీభవ - రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉంది: నరసింహ యాదవ్



సత్యవేడు, ఆగస్టు 2 మనం న్యూస్:కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు మరో మైలురాయిగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం ద్వారా రైతులకు భరోసానిస్తున్నదని టీడీపీ నేతలు వెల్లడించారు. సత్యవేడు నియోజకవర్గంలోని బేరివారి కళ్యాణ మండపంలో ఈ పథకాన్ని ప్రారంభించిన కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి గారు, ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, ఏపీ యాదవ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జి. నరసింహ యాదవ్ ప్రసంగించారు.నరసింహ యాదవ్ మాట్లాడుతూ:కూటమి మాటల ప్రభుత్వం కాదు చేతుల ప్రభుత్వం చూపే ప్రభుత్వమని నిరూపించింది.గత వైసీపీ పాలనలో రైతులు అప్పుల ఊబిలో మునిగిపోయారని, వ్యవస్థలు సర్వనాశనమయ్యాయని విమర్శించారు.నారా చంద్రబాబు నాయుడు రైతు కుటుంబం నుంచి వచ్చిన నేతగా, రైతుల కన్నీళ్లు తెలుసని ప్రశంసించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఒక్కో రైతుకు రూ.20,000/- ను మూడుసార్లుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు.సత్యవేడు నియోజకవర్గం లబ్ధి వివరాలు: మొత్తం లబ్ధిదారులు: 29,653 రైతులు మంజూరైన మొత్తం: రూ.20.38 కోట్లు మండలాల వారీగా లబ్ధి పొందిన రైతుల సంఖ్య: సత్యవేడు: 3417 రైతులకు ?2.36 కోట్లు వరదయ్యపాలెం: 4284 రైతులకు ?2.94 కోట్లు నాగలాపురం : 3875 రైతులకు ?2.58 కోట్లు నారాయణవనం: 2661 రైతులకు ?1.91 కోట్లు పిచ్చటూరు : 3281 రైతులకు ?2.27 కోట్లు కే.వి.బి. పురం : 7421 రైతులకు ?5.08 కోట్లు బి.ఎన్.కండ్రిగ : 4714 రైతులకు ?3.25 కోట్లు మామిడి రైతుల కోసం ప్రత్యేక చొరవ:ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు స్పందించి, వ్యవసాయ మంత్రిని తక్షణమే దామలచెరువు పంపారు. గుజ్జు పరిశ్రమల ద్వారా కొనుగోలు చేసి, మిగిలిన ?4/కిలో రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది. ఇతర రైతు సంక్షేమ పథకాలు:సబ్సిడీపై యూరియా, పని ముట్లు, ట్రాక్టర్లు, వేరుశనగ విత్తనాల పంపిణీప్రతి ఒక్క రైతుకి లబ్ధి చేకూర్చే విధంగా నిర్దిష్ట ప్రణాళికఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, టీడీపీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచే పాలన సాగిస్తామన్నది కూటమి ప్రభుత్వ ధృఢ సంకల్పమని నాయకులు పేర్కొన్నారు.




# యూరియా కోసం రైతులు పడి కాపులు!

**సమాధానం చెప్పే దిక్కు లేక రైతులు ఎదురుచూపులు!**

పూతలపట్టు ఆగస్టు 2(మనం న్యూస్)బీ రైతుల జీవితాలతో వ్యవసాయ శాఖ ఆడుకుంటూ ఉంది రైతు భరోసా కేంద్రాల చుట్టూ రైతులు ప్రదర్శనలు చేస్తూ ఉన్నారు సమాధానం చెప్పే దిక్కులేక రైతులు ఎదురుచూస్తున్నారు యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తూ చేసేదిలేక తిరిగి ఇంటికి వెళ్ళిపోతూ ఉన్నారు గత పది రోజులుగా రైతులు మండల కేంద్రంలోనికి రైతు భరోసా కేంద్రానికి వస్తు ఉన్నారు అయితే ఎప్పుడు వచ్చిన రైతు భరోసా కేంద్ర నీకి తాళం వేసి ఉంటుందని వాళ్ళు ఆవేదన చెందుతున్నారు ప్రభుత్వం రైతుల కోసం సబ్సిడీ ద్వారా యూరియా సరఫరా చేసింది కానీ పూతలపట్టులో మాత్రం రైతులకు యూరియా ఇచ్చే దిక్కు లేక రైతులు పడిగాపులు కాస్తున్నామని మండలంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు వ్యవసాయ భూమిలో పండించిన పంటలకు యూరియా వ్యాయాలని రైతులకు పంటల కాపాడుకోవాలని ప్రభుత్వం ఇదివరకే సబ్సిడీపై మండల రైతు భరోసా కేంద్రాలకు యూరియా సరఫరా చేసింది కానీ రైతులో గత పది రోజులుగా రైతు భరోసా కేంద్రాలకు చుడుతున్న చెప్పేవారు దిక్కులేకుండా ఉండాలని చేసేదిలేక వందల ఖర్చులో పెట్టుకొని స్కూటర్ నందు పెట్రోల్ పోసుకొని వచ్చి తిరిగి మధ్యాహ్నం వరకు వేచి ఉండి తిరిగి ఇంటి ముఖం పడుతున్నామని అంటున్నారు గత పది రోజులుగా మండల రైతు భరోసా కేంద్రానికి తాళం వేసి ఉండడంతో మండల రైతులు వందల రూపాయల ఖర్చు పెట్టుకుని వచ్చి తిరుగుతూన్నారు. చేసేదిలేక వెందరికి వెళుతున్నట్లు వాళ్లు ఆవేదన చెపుతున్నారు. అసలే రోజు రోజుకి ఎండలో తీవ్రత ఎక్కువగా ఉంది అక్కడక్కడ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు దోపిడీకి గురి అవుతున్న సంఘటనలో మండలంలో గత పది రోజులుగా జరుగుతూ ఉంది సకాలంలో పంటలకు యూరియా వేయాకుంటే సక్రమంగా పైరు సకలానికి సాగు బడికి రాదని రైతులు ఆవేదన చెందుతున్నారు ఈ




విషయమై శనివారం మండలంలోని కొంతమంది రైతులు మండల కేంద్రంలోని మనం న్యూస్ రిపోర్టర్ ను సంప్రదించారు వారు యూరియా కోసం పడుతున్న తపన ఆవేదన గురించి వివరించారు ఎప్పుడు రైతు భరోసా కేంద్రానికి వచ్చిన ఎప్పుడో తాళం వేసి ఉంటుందని వారు ఆవేదన చెందారు మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి సమావేశాలకు వెళ్లినప్పుడు ఒక అసిస్టెంట్ను ఏర్పాటు చేస్తే వారి దగ్గర నుంచి మేము యూరియా తిసుకుంటామని తెలిపారు గుడిచుట్టు ప్రదర్శనలు చేసే విధంగా రైతు భరోసా కేంద్రాల చుట్టూ ప్రదర్శనలు చేయవలసి వస్తూ ఉందని వారు వాపోతున్నారు ఇప్పటికైనా మండల వ్యవసాయ శాఖ స్థాయి అధికారులు సకాలానికి రైతులకు యూరియా ఇవ్వాల్సిందిగా రైతు లు కోరుకుంటున్నారు

# రైతులకు ఆందోళన వద్దు.. సుఖీభవ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తా...!

**తహసీల్దార్ భాగ్యలక్ష్మి**

**బాబు పాలనలో రైతే రారాజు - క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్**

**రైతు సంక్షేమానికే పెద్ద పీఠ -ఆర్ వి రమణా రెడ్డి**

**చిన్నగొట్టిగల్లు మండలంలో 4359 మంది రైతులకు రూ.3కోట్ల 7లక్షలు పంపిణీ**





చిన్నగొట్టిగల్లు ఆగస్టు 2మనం న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి చిన్నగొట్టిగల్లు మండలంలో 1500 మందికి పైగా,అనర్హులుగా ఉన్న రైతులకు రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని తహసీల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు.శనివారం ఏ ఓ ధనలక్ష్మి ఆధ్వర్యంలో కూటమి నాయకులు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం చెక్కును రైతులకు అందించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ రైతు వ్యవసాయాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు నే రారాజును చేసాడని పేర్కొన్నారు.సబ్సిడీ పథకాలతో విత్తనాలు, ఎరువులు,యంత్రం సామాగ్రిని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. అన్న దాత సుఖీభవ పథకంతో 20వేల రూపాయలు ను రైతులకు అందించడం చారిత్రాత్మకం అన్నారు.సీనియర్ నాయకుడు ఆర్వి రమణా రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం రైతులు పాలిట వరమన్నారు.ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయం గా పనిచేస్తున్నదన్నారు.వ్యవసాయ అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్నగొట్టిగల్లు మండలంలో 4359మంది రైతులకు 3కోట్ల,7లక్షలు రూపాయలును మంజూరు చేసిందన్నారు.మిగిలిన వారు ఈ కె వై సి లు వంటి వెబ్ ల్యాండ్ పత్రాలు సమర్పించాలన్నారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి, మదన్ మోహన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

**ఉచిత బస్సు ప్రయాణంపై అవగాహన కల్పిద్దాం**

**1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి పిలుపు**




మదనపల్లె, ఆగస్టు 2,మనం న్యూస్ : సమిష్టి కృషితో ఏపీఎస్ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపిద్దామని,త్వరలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అవగాహన కల్పిద్దామని మదనపల్లి-1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పిలుపునిచ్చారు. శనివారం స్థానిక యూనియన్ కార్యాలయం నందు మదనపల్లి -1 మరియు 2 డిపోల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు సి.ఏ బాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా మదనపల్లి-1,2 డిపోల అభివృద్ధి చర్యలపై రెండు డిపోల అధ్యక్ష,కార్యదర్శులకు సూచించడం,బస్టాండ్ ఆవరణంలో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్డు నిర్మించడం,బస్టాండ్ నందు అధునాతన మరుగుదొడ్ల నిర్మాణం,మహిళా ఉద్యోగులకు ప్రత్యేక విశ్రాంతి గదుల నిర్మించడం, మదనపల్లి-1 డిపోలో ఉద్యోగులకు టాయిలెట్స్ నిర్మించడం, బస్టాండ్ ఆవరణంలో ప్లాస్టిక్ నిషేధించాలని,ప్లాస్టిక్ రహిత బస్టాండుకు కృషి,అక్రమ బదిలీలను రద్దు చేయడం తదితర అంశాలపై చర్చించి తీర్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ డిపోలలో నెలకొన్న సమస్యలను రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అదేవిధంగా డిపోలలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు.అదేవిధంగా రెండు డిపోల పరిధిలో డ్రైవర్ల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,వాటిని తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయడం జరుగుతోందన్నారు.హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి రెండు సంవత్సరాలు అనుభవవంతోపాటు ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిపో మేనేజర్లను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో రీజినల్ కమిటీ నాయకులు కె.ప్రకాష్,వి.ఎస్ అలీ,రెండు డిపోల అధ్యక్ష,కార్యదర్శులు మధు,ఎస్.కె హుస్సేన్,గ్యారేజీ సెక్రెటరీ హెచ్.హుసేన్ మరియు ముఖ్య నాయకులు పి.హరిబాబు,ఎం.సి శేఖర్,సూరిబాబు,మహిళా నాయకులు అలియ,శారదమ్మ పాల్గొన్నారు.

**ప్రధమ చికిత్స ఎలా చేయాలి అనే అంశంపై**

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన డాక్టర్ శిరీష






బంగారుపాలెం ఆగస్టు 2.మనం న్యూస్: బంగారుపాలెం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ప్రధమ చికిత్స ఎలా చేయాలి అనే అంశంపై ప్రభుత్వ వైద్యశాల నందు సూపరిడెంట్ డాక్టర్ శిరీష, డాక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఎవరికైనా వైద్య సహాయం అవసరమైనప్పుడు వారికి ఎలాంటి వైద్యం అందించాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. స్పృహ కోల్పోయిన, గుండెపోటు లాంటి సందర్భాలలో సిపిఆర్ చేసి ఆ వ్యక్తిని ఎలా కాపాడవచ్చు లాంటి మంచి విషయాల ను తెలిపారు. ఇదే కాకుండా విషపూరితమైన పాము తేలు లాంటివి కుట్టినప్పుడు, కుక్క కరిచినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకొని ప్రాణాపాయం కలగకుండా కాపాడుకోవచ్చునని తెలియజేశారు. ఏ ఏ విధంగా ప్రధమ చికిత్స చేయాలి ఏ ఏ సందర్భాలలో దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లాలి వంటి విషయాల పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు డాక్టర్ల బృందంతో కలిసి మొక్కలు నాటి నీరు పోయడం జరిగింది. సామాజిక బాధ్యతతో కూడుకున్న ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందిస్తున్న గైడ్ కెప్టెన్ డాక్టర్ గల్లా మాధవీలత ను, స్కౌట్ మాస్టర్ బి.వెంకటేష్ ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. రాజేంద్రన్, ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులతో డాక్టర్ విజయ కుమారి, ఇతర డాక్టర్ల బృందం పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన క్రికెట్ విజయ్





తిరుపతి ఆగస్టు 2 మనం న్యూస్ : శ్రీ మల్లవరం సూర్య క్రికెటర్ అకాడమీలో ప్రారంభమైన సూర్య క్రికెట్ ఛాంపియన్షిప్ లీగ్-1 టోర్నమెంట్ ని చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు క్రికెట్ విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి.డి.సి.ఎ ఉపాధ్యక్షులు శీను, సంయుక్త కార్యదర్శి సతీష్, జెన్ అకాడమీ కార్యదర్శి కిరణ్ కుమార్, సురేంద్ర నాయుడు అతిథులుగా పాల్గొన్నారు. మొత్తం ఆరు జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ లీగ్ మరియు నాకౌట్ పద్ధతిలో జరుగుతుంది. సూర్య క్రికెట్ అకాడమి, అని క్రికెట్ అకాడమి, మాపోగోస్ యునైటెడ్-11, తొండవాడ-11, పి సి ఆర్ -11, వికింగ్ వారియర్స్ జట్లు పాల్గొంటున్నాయి. ఇలాంటి టోర్నమెంట్ లు అశోషియేషన్ కి అనుబందంగా జరిగితే ముందు జరిగే జిల్లా జట్టు ఎంపికలో అలాగే సిపియల్ లాంటి టోర్నమెంట్ లలో ప్రవేశం పొందడానికి అనుకూలంగా ఉంటుంది అని, ప్రతి క్రీడాకారుడికి ఆట తో పాటు శారీరక దృఢత్వం ముఖ్యం అని అధ్యక్షులు క్రికెట్ విజయ్ అన్నారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు క్రికెట్ విజయ్ మాట్లాడుతూ ఉదయం మ్యాచ్ - మొదట బ్యాటింగ్ చేసిన తొండవాడ %శ×% జట్టు 20 ఓవర్లలో 120/7 చేసింది అంజి 40, నాగేంద్ర 23 పరుగులు చేసారు. నందన్ రెడ్డి 3 వికెట్లు తీసాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన సూర్య క్రికెట్ అకాడమి 15.4 ఓవర్లలో 121/6 చేసి 4 వికెట్లతో విజయం సాధించింది. చారుకేష్ 33, రాజీవ్ 29, సూర్య 23 పరుగులు చేసారు అంజి 2 వికెట్లు తీసాడు.

మధ్యాహ్నం మ్యాచ్ - మొదట బ్యాటింగ్ చేసిన మెపోగోస్ యునైటెడ్ జట్టు 20 ఓవర్లలో 160/10 చేసింది కార్తీక్ కుమార్ 44, బుసి రెడ్డి 33 పరుగులు చేసారు. పవన్ 3, వెంకీ 2 వికెట్లు తీసారు. అనంతరం బ్యాటింగ్ చేసిన సూర్య క్రికెట్ అకాడమి 18.4 ఓవర్లలో 168/8 చేసి 4 వికెట్లతో విజయం సాధించింది. పవన్ 67, పూర్ణచంద్ర 37, మనోహర్ 23 పరుగులు చేసారు అర్జున్ 3, మహేష్ 3 వికెట్లు తీసారని తెలిపారు.

# దోపిడీకి గురవుతున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు

**ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ రైతులు"**

పూతలపట్టు ఆగస్టు 2( మనం న్యూస్ ): పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు విలువల ఆడుతుంటే మరోపక్క దోపిడీ దొంగలు విచ్చలవిడిగా వ్యవసాయ పొలాల వద్ద ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫారంలో పగలగొట్టే అందులో ఉన్న రాగి వైర్లు దొంగలించుకుని పోతున్న సంఘటన పూతలపట్టు మండలంలో జరుగుతోంది సంబంధించిన వివరాల మేరకు పూతలపట్టు మండలం రామాపురం చుట్టుపక్కల వ్యవసాయ పొలాల వద్ద రైతుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫారంలను కొంతమంది గుర్తుతెలియని ని దొంగలు రాత్రుల యందు వెళ్లే ట్రాన్స్ఫారం పగలగొట్టి అందులో ఉన్న విలువైన వస్తువులు దొంగలించుకుని పోతున్నారు ఈ సంఘటనలో రామాపురం చుట్టుపక్కల గత పది రోజులుగా ఇలాంటి దొంగతనాలు జరుగుతూ ఉంది పండించిన పంటలకు గిట్టుబాటు లేకపోవడం మరోపక్క దానికి కరెంటు లేకపోవడంతో పంట ఎండిపోయి ఎంతో మందిరైతులు ఆవేదన చెందుతున్నారు తమ వ్యవసాయ పొలాల చుట్టూ గుట్టలో ఉండడంతో అదే అదునుగా భావించిన దోపిడీ దొంగలు వాటిని పగలగొట్టి విలాసమంతా జీవితాన్ని గడుపుతూ రైతులు కంట కన్నీరు పెట్టిస్తున్నారు ఈ విషయమై శనివారం కొంతమంది రైతులు పూతలపట్టు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదులు కూడా చేశారు ఇదివరకే వారం రోజుల క్రితం కూడా ఆ గ్రామస్తులు కొంతమంది పోలీసులకు ఫిర్యాదులు చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది ఏది ఏమైనా మొత్తానికి రైతులే నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతూ ఉంది అన్నం పెట్టే రైతులను ఈ విధంగా వారి జీవితాలతో దొంగలు ఆడుకోవడం చాలా దురదృష్టకరమని రైతులు బాధపడుతున్నారు విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి విద్యుత్ ట్రాన్స్ఫార్ రూపంలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు దీనికి తోడు పోలీసు శాఖ కూడా ఆ దోపిడీ దొంగలను పట్టుకోవాలని అవసరం ఉందని వారు ఆవేదన చెందారు ఎలాంటి సంఘటనలో ఇకమీదట పునరావృతం కాకుండా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వాళ్ళు తెలిపారు ఏది ఏమైనాప్పటికీ వర్షాలు ఎక్కువ వచ్చిన ఎండలో తీవ్రత పెరిగిన మొత్తంగా నష్టపోయేది రైతులు మాత్రమే నని వారు వాపోయారు దోపిడీ దొంగలపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఉంచి వారిని పట్టుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని రైతులకు న్యాయం చేయవలసిన అవసరం ఉందని వారు కోరారు

# రేగల్లు పిహెచ్సి హెల్త్ వెల్నెస్ సెంటర్ ను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు.




పీలేరు ఆగస్టు 2 మనం న్యూస్: పీలేరు మండలం రేగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన దొడ్డిపల్లి ఆరోగ్య వెల్నెస్ కేంద్రాన్ని అన్నమయ్య జిల్లా టాస్ఫోర్స్ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, టి పి హెచ్ ఎన్ ఓ శోభలత జిల్లా ప్రోగ్రాం అధికారి మునీశ్వర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం దొడ్డిపల్లి లో ఆరోగ్య వెల్నెస్ కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ ఆరోగ్య కేంద్రానికి సంబంధించి గర్భవతుల నమోదు హిమో గ్లోబిన్, గర్భవతుల కాన్పులు నమోదు బాలింతలు నమోదు వారికి ఇచ్చే ఐరన్ పోలిక్ మాత్రలు మందులు ఇచ్చు రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం శివరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు రక్తశాతపు పరీక్షలు నిర్వహించి చేతులు శుభ్రం చేసుకోవడం గురించి సురక్షితమైన మంచినీరు మధ్యాహ్న భోజనము పాఠశాలలోనే మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రేగల్లు పిహెచ్సి వైద్యురాలు రాధామాధవి ఆరోగ్య విద్యా పర్యవేక్షకరాలు కృష్ణమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు చిన్నప్ప సిహెచ్ఓ సరస్వతి రమాదేవి లావణ్య అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం: డాక్టర్ తేజస్వి

**తల్లిపాలల్లోనే పుష్కలమైన పోషకాలు : అంగన్వాడీ కార్యకర్త మంగమ్మ**

**తల్లిపాల వారోత్సవాలలో వక్తల ఉపోద్ఘాతాలు**




చిన్నగొట్టిగల్లు ఆగస్టు 2 మనం న్యూస్: తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని తేజస్వి పేర్కొన్నారు. శనివారం భాకరాపేట అంగన్వాడి కేంద్రంలో కార్యకర్త మంగమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు టీకా వంటిదన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి వెంటనే మరొక్క గర్భం రాకుండా ఉంటుందన్నారు. హెల్త్ సూపర్వైజర్ వసంత కుమారి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు అరగంటలోపు తల్లి తప్పనిసరిగా బిడ్డకు ముర్రు పాలు పట్టించాలన్నారు. ముర్రుపాలల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉండడం వల్ల బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. భాకరాపేట అంగన్వాడి కార్యకర్త మంగమ్మ మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్య ఎదుగుదలకు కావాల్సిన పోషకాలాన్ని తల్లిపాలల్లో పుష్కలంగా ఉంటాయన్నారు. సమాజంలో ఎంతోమంది తల్లులు తమ అందచందాలను కాపాడుకోవడానికి,బిడ్డలకు తల్లిపాలు ఇవ్వకుండా పోతపాలు పట్టిస్తున్నారని, ఇది అమ్మ తనానికే సిగ్గుచేటని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు.బిడ్డకు పోత పాలు పట్టించడం వల్ల వ్యాధులు బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. పోత పాలు వద్దు -తల్లిపాలే ముద్దు అనే నినాదంతో తల్లులు దగ్గర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అమరావతి సరస్వతి, ఆశాలు పద్మావతి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు సంరక్షణ తల్లిపాలే శ్రేష్టం.. ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత కుమారి





గుడిపాల ఆగస్టు 2 మనం న్యూస్ తల్లిపాలతోనే పిల్లలకు సంరక్షణ పిల్లలకు ఎదుగుదలకు శ్రేష్టమైనదని ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి తెలిపారు. గుడిపాల మండలంలోని 189 కొత్తపల్లి హెచ్ డబ్ల్యు కిల్లాడిపల్లి అంగన్వాడి కేంద్రాలలో శనివారం తల్లిపాల వారోత్సవం ఘనంగా జరిపారు ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు తప్పనిసరి అని ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత కుమారి తెలిపారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. పాలిచ్చే తల్లి పౌష్టికాహారాన్ని ఎక్కువగా తీసుకున్నట్లయితే అది తల్లిపాల రూపంలో పిల్లల శ్రేయస్సుకు దోహదపడుతుందన్నారు.. ఒకటో తేదీ నుండి ఏడవ తేది వరకు జరిగే తల్లిపాలు వారోత్సవాల్లో గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా పాల్గొని వైద్యుల సూచన మేరకు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ రాణి, గౌరీ, నిర్మల ఇందిరా పాల్గొన్నారు



## ఏఐతో పల్లెల్లో ప్రగతి బాటలు

### సగ్గనున్న పల్లె పట్టణ అంతరాలు.. సరికొత్త శకం ఆవిష్కరణ

**మిట్స్ లో డాక్టర్ పిసి. ప్రభుకుమార్**

కురబలకోట, ఆగస్టు 2, మనం న్యూస్ : ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ)తో సరికొత్త గ్రామీణ భారతం ఆవిష్కృతం కానుందని పలమనేరులోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల సీఎస్సి విభాగాదిపతి డాక్టర్ పీసీ ప్రభు కుమార్ అన్నారు. అంగళ్లులోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో గ్రామీణ సమాజాల సాధికారత కల్పనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పరివర్తన పాత్రపై మూడు రోజుల పాటు జాతీయ సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, విద్య, మాలిక సదుపాయాల అభివృద్ధి వరకు ఏఐ ఉపయోగాలు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు. స్మార్ట్ అగ్రికల్చర్ తో పాటు గ్లోబల్ మార్కెటింగ్ రానుందన్నారు. పట్టణ, గ్రామీణ అంతరాన్ని ఏఐ తగ్గిస్తోందన్నారు. ఇదివరకు సాంప్రదాయంగా సాగిన వ్యవసాయ, ఆరోగ్య, విద్య తదితర దైనందిన ప్రక్రియలు మరింత సాంకేతికంగా మారగలవన్నారు. గ్రామీణ అభివృద్ధికి మార్గదర్శిగా నిలుస్తోందన్నారు. సమాజం మారేందుకు ఆపై పెద్ద మార్పుకు దారితీయిస్తోందన్నారు. రానున్న కాలంలో ఏఐ సమాజంలో సరికొత్త తరాన్ని, పరిశోధనలను ఆవిష్కృతం చేస్తుందన్నారు. ఈ రంగంలో విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు.

## బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక త్వరగా పూర్తి చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**

నగరంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పి4 సర్వేలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక పురోగతిపై శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సెక్టోరల్ ఆఫీసర్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పి4 సర్వేలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. అధికారులు అందరూ బంగారు కుటుంబాలను స్వయంగా పరిశీలించి వారి స్థితి గతులను పక్కగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా సచివాలయ పరిధిలో కూడా సెక్రెటరీ లు పూర్తి స్థాయిలో ఇన్వాల్వ్ అయ్యి పి4 సర్వే పూర్తి చేయాలని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని, ఏవైనా పొరపాట్లు జరిగితే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, తదితరులు పాల్గొన్నారు.

## మొగిలి ఘట్ రోడ్లో పూర్తి తెలుగు లారీ ఢీకొని కంటైనర్ కిందకి దూసుకెళ్లిన కారు

**ముగ్గురికి తీవ్ర గాయాలు**



బంగారుపాళ్యంఆగస్టు 2 మన%శీ% న్యూస్ బెంగళూరు చెన్నై జాతి రహదారి మొగిలి ఘాట్ సమీపమున శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయింది. కర్ణాటక కారు. వెనకవైపు నుండి లారీ కారును ఢీకొని. సంగీత రెడ్డి. 35. మంజుల 51. చంద్రశేఖర్ రెడ్డి 58. వీరి ముగ్గురికి మొగలి యూటర్న్ సమీహున.. జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయింది. 108 వాహనం ద్వారా బంగారు పాలెం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి.. మురుగైన వైద్యం కోసం చలపల్లి సీఎంకు తరలించినట్లు పోలీసు తెలిపారు

## అన్నదాత సుఖీభవ నూతన పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న హరి రాయల్



చౌడేపల్లి ఆగస్టు 2 మనం న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న అన్నదాత సుఖీభవ కిసాన్ యోజన నూతన పింఛన్ల కార్యక్రమంలో చౌడేపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు హరి రాయల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ అన్నదాతకు అండగా పింఛనుదారులకు భరోసాగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు అర్హులందరికీ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన పింఛన్లు అందుతాయి అన్నారు కూటమి ప్రభుత్వం సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేస్తుందన్నారు అనంతరం ప్రభుత్వం పనితీరును వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యాసాగర్ కార్తీక్ భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రవీణ్ గందోడి జనసేన కుంచి నరేష్ పింఛనుదారులు రైతులు పాల్గొన్నారు

## మంత్రి ని కలసిన సోమల టీడీపీ నాయకులు





సోమల ఆగష్టు02 మనం న్యూస్: అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం 2025 - 26 మొదటి విడత ప్రారంభ కార్యక్రమం పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల మండల కార్యక్రమం వద్ద శనివారం నిర్వహించారు. మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సమావేశానికి సోమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయుడు సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్ తెలుగు యువత మండలాధ్యక్షుడు మహేంద్ర బాబు పార్టీ మండల ఉపాధ్యక్షుడు పీఎం మల్లికార్జునయ్యతో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని మరియు పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం మండల సమస్యలపై చర్చించారు. మంత్రి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# అనధికార లే - అవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోండి

**కమిషనర్ ఎన్.మౌర్య**



నగరంలో అనిధికారిక లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.134, ద్వారా అనధికార లే-అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020ని పొడిగించి సవరణ ఉత్తర్వులు జారీచేశారని తెలిపారు. ఈ పథకం క్రింద రాష్ట్రంలో 30-06-2025 వరకు వేసిన అనధికార లే-అవుట్లు, ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము తో పాటు14% ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించామని తెలిపారు. లైసెన్సు సర్వేయర్, ఇంజనీర్లు, ఆర్కిటెక్టు ద్వారా అనధికార లే-అవుట్ (నాన్-లే-అవుట్) లో ఉన్న మీ స్థలం యొక్క ప్లాన్లు తయారు చేయించుకోవాలని , అపరాధ రుసుములో 50% చెల్లించి, 26-07-2025 నుండి 90 రోజులు లోపు (24-10-2025 లోపు) ఆన్ లైన్ లో (%ట్ట్రజూ://శ్రీతీం-స్ఔజూ.ఖజూ.ద్రశీజ.అఅ%/) దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నగరపాలక సిబ్బంది తనిఖీ తర్వాత మిగిలిన రుసుములు,14% ఓపెన్ స్పిన్ చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. 2020 పథకంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుదారులు బాలన్స్ ఫీజులు, డాక్యుమెంట్లు సమర్పించి క్రమబద్ధీకరించు కోవాలని అన్నారు. క్రమబద్ధీకరించని అనధికార లేఅవుట్లు, ప్లాట్లపై చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని అన్నారు. అటువంటి ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ కాలువ సదుపాయాలు అనుమతించ బోమని అన్నారు. ఆమోదం లేని లేఅవుట్లను రిజిస్ట్రేషన్ శాఖ యొక్క "నిషేధ ఆస్తి వాచ్ రిజిస్టర్"లో నమోదు చేయబడతాయని, అటువంటి సైట్లలో ఏదైనా అమ్మకాలు అనుమతించ బడవని అన్నారు. అనధికార లే ఔట్ల యజమానులు వారి ప్లాటులను క్రమబద్ధీకరించుకొనుటకు రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్లాట్ల యజమానులకు 14% ఓపెన్ స్పేస్ చార్జిలలో 50% రాయితీ, 45 రోజులలోపు (10-09-2025 లోపు) పూర్తి రుసుము చెల్లించిన వారికి పీనలైజేషన్ చార్జీలలో 10% రాయితీ, 45-90 రోజుల మధ్య (24-10-2025 లోపు) చెల్లించిన వారికి పీనలైజేషన్ చార్జీలలో 5% రాయితీ, రైల్వే, రక్షణ శాఖల మార్గదర్శకాలలో ఉన్న షరతులను పాటిస్తామని తెలిపారు. అనధికార లే-అవుట్లు (నాన్-లే-అవుట్లు) లో ఉన్న అన్ని ప్లాట్ల వివరాలు మరియు లే-అవుట్లను వెంటనే తిరుపతి నగరపాలక సంస్థ కు స్వయంగా, ప్రతినిధి ద్వారా సమర్పించాలని తెలిపారు. అనధికార లే-అవుట్లు, ప్లాట్ల యజమానులు, 90 రోజుల లో (24-10-2025 లోపు) ఆన్లైన్ ద్వారా క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరముల కొరకు "తిరుపతి నగర పాలక సంస్థ" కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను సంప్రదించాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### రేపు వికలాంగులకు, వయోవృద్ధులకు

# సహాయ పరికరాల గుర్తింపు( స్క్రీనింగ్) శిబిరాలు.



పులివెందుల నియోజకవర్గంలోని వివిధ మండలాలలోని దివ్యాంగులకు, 60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు వివిధ రకాల సహాయ పరికరాలు అందించేందుకు అవసరమైన స్క్రీనింగ్ శిబిరం ఆగస్టు 4 సోమవారం ఏర్పాటు చేసినట్లు, అర్హులైన దివ్యాంగులు అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా"ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కడప జిల్లాలో వికలాంగులకు సహాయ పరికరాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అలి%శీ%కో ( భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ) వారి సహకారంతో, రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండలాలవారీగా స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించి, అవసరమైన వికలాంగులకు ట్రైసైకిల్లు, వీల్ చైర్లు, బ్యాటరీ సైకిళ్లు, పోలియో క్యాలిపర్స్, జైపూర్ కాళ్లు, చేతులు, చంకకర్రలు, చేతికర్రలు, చెవిటిమిషన్లు, అంధుల చేతికర్రలు, చదువుకుంటున్న అంధవిద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు, లెప్రసీ కిట్లు, వాకర్స్, రోలేటర్లు, అదే విధంగా 60 సంవత్సరాల వయసు దాటిన వయోవృద్ధులకు చేతికర్రలు వంటి అవసరమైన ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక వైద్యబృందంచే వికలాంగులకు, వృద్ధులకు స్క్రీనింగ్ నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. అనంతరం అర్హులైన వికలాంగులకు మరొకరోజు క్యాంపు నిర్వహించి సహాయ పరికరాలు పంపిణీ చేస్తారు.

అలి%శీ%కో మెడికల్ క్యాంపులు, పులివెందుల నియోజకవర్గంలో ఆగస్టు 4వ తేదీ సోమవారం రోజు మాత్రమే, ఆయా మండలాల వారీగా ఉదయం 9 గంటలకు వేంపల్లి, చక్రాయపేట మండలాల వారికి వేంపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్లో, సింహాద్రిపురం, లింగాల మండలాల వికలాంగులకు ఉదయం ఆయా జిల్లాపరిషత్ హైస్కూళ్లలో, అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు పులివెందుల మున్సిపాలిటీ, రూరల్, వేముల మండల వికలాంగులకు పులివెందుల పట్టణం, నాలుగురోడ్ల గాంధీ సర్కిల్ దగ్గరగల అహోబిలపురం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో, తొండూరు, వీరపునాయునిపల్లె జిల్లాపరిషత్ హైస్కూళ్లలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఏర్పాటు చేయబడినవని, ఆయా మండలాలలోని జిల్లా పరిషత్ హైస్కూళ్ల లో వారికి కేటాయించిన సమయంలో పరికరాలు అవసరమైన వికలాంగులు వారి సదరం మెడికల్ సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డులు, %ఖణ×ణ% వైకల్య గుర్తింపుకార్డు, తదితర 2 సెట్ల జిరాక్స్ పత్రాలతో, 2 వైకల్య ఫోటోలతో, వయోవృద్ధులు 2ఫోటోలు, ఆధార్, రేషన్ కార్డులతో క్యాంపునకు హాజరు కావాలని, గతంలో 3 సంవత్సరాల లోపు సహాయ పరికరాలు పొందిన వారు మరలా దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులని, శారీరక వికలాంగులలో 80% పైగా వైకల్యం కలిగి, నడవలేని వారికి మాత్రమే బ్యాటరీ ట్రైసైకిల్ మంజూరు చేస్తారని, నియోజకవర్గంలోని అర్హులైన వికలాంగులు, వయోవృద్ధులు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9247339815 ఫోన్ నెంబర్లో సంప్రదించాలని తెలిపారు.

# బాబు గ్యారెంటీ మోసం గ్యారెంటీ.



**ప్రజల్లో మోసం చేసి గద్దెక్కిన చంద్రబాబు**

**గ్రామాల్లో తెలుగుదేశం మోసాలను ప్రజలకు వివరించండి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్. లలితా కుమార్. మాజీ జడ్పీ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజా మండల కన్వీనర్.**

బంగారుపాలెం ఆగస్టు 2 మనం న్యూస్. బంగారుపాలెం మండల కేంద్రంలో పాలేరు గ్రామపంచాయతీ పరిధిలో శనివారం. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసాలను కార్యకర్తలకు ఒక ఆమె కూడా సక్రమంగా నిర్వహించకపోవడం కార్యకర్త సమావేశంలో కార్యకర్తలకు తెలియజేశారు. ఇందులో భాగముగామాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామాల్లో లేనిపోని హామీ ఇచ్చి గద్దెక్కిన కులం ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే కాలం దగ్గర పడిందని అన్నారు అంతకుముందు మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు. లోకేష్ బాబు. పవన్ కళ్యాణి ప్రజలకు ఇచ్చిన హామీ ఒకటి కూడా నెరవేర్చకపోవడం దారుణం ఉందని అన్నారు.. రాష్ట్రంలో ఎన్నికలు వస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. లేనిపోని కేసులు పెట్టి వైయస్సార్ పార్టీ నాయకులను జైల్లో పెడము దారుణం ఉందని అన్నారు. అంతకుముందు మాజీ జడ్పీ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా మాట్లాడుతూ. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎప్పుడు గుర్తుందో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు. ఒకటి కూడా నిర్వచకపోవడం దారుణంగా ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలకు ప్రజల గురించి చెప్పే కాలము దగ్గరపడిందని అన్నారు. వైయస్సార్ పార్టీ ఎంపీ మిధునని అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి జైల్లో ఉంచడం దారుణంగా ఉందని అన్నారు. మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామాలకు వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించే విధంగా చూడాలని అన్నారు. మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. బంగారుపాలెం మండలం వై సర్పంచి కామరాజు. సర్పంచులు సుబ్రహ్మణ్యం. శ్రీనివాసులు. సోషల్ మీడియా రాష్ట్ర కోనేటర్. వైయస్సార్ పార్టీ మిధున్ యువసేన అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. మండల యూత్ అధ్యక్షులు గజేంద్ర. అశోకు. రఘు. రఘుపతి రాజు. తగ్గువారిపల్లి.సర్పంచి వాణి ప్రియ. పలువురువైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలించారు

### "అనారోగ్యంతో మృతి చెందిన మొగిలి కుటుంబానికి

# పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పరామర్శ.."





"వినిత్ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే.."





బంగారు పాల్యం యాదమరి ఆగస్టు 2 మనం న్యూస్: యాదమరి మండలం, కినాటంపల్లి గుట్టపై దళితవాడకు చెందిన మొగిలి కుటుంబాన్ని "పూతలపట్టు శాసనసభ్యులు గౌ.డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు" పరామర్శించారు. పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ శనివారం వ్యక్తిగత సిబ్బంది వినిత్ తండ్రి మొగిలి అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వినిత్ నివాసానికి చేరుకుని వినిత్ ను, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో తెలుగుదేశం పార్టీ పూర్తిగా వారి వెంటే ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, యాదమరి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, సింగల్ విండో ఛైర్మన్ చిత్ర నాయుడు, సింగల్ విండో డైరెక్టర్స్ మహబూబ్ బాష, ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్స్ మోహన్, హరి ప్రసాద్(సతీష్), నాయకులు అమరనాథ్ నాయుడు, హేమయ్య, విజయేంద్ర యాదవ్, జి.యస్.కుమార్, ధరణీ, గోపి గౌడ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ను బలోపేతం చేయడానికి గ్రామస్థాయి కమిటీలు



మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి. చౌడేపల్లి ఆగస్టు 2 మనం న్యూస్: గ్రామస్థాయి నుంచి వైకాపాను మరింత బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలను నియమిస్తున్నట్లు వైకాపా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ రాజుచౌడేపల్లి మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి అన్నారు శనివారం మండలంలోని పెద్ద కొండమర్రి, వెంగళపల్లి, గడ్డం వారి పల్లి, పంచాయతీలయందు వైకాపా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు ఈ సందర్భంగా నాగభూషణం రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు చౌడేపల్లి మండలంలోని అన్ని పంచాయతీలలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అన్న నినాదంతో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేస్తున్న మోసాలను తెలియపరుస్తున్నారు

చంద్రబాబు మోసపూరిత హామీలు ఇచ్చి నెరవేర్చకున్న కనీసం రైతులకు యూరియా దొరికే పరిస్థితి లేదు గత ప్రభుత్వంలో మన ఇంట్లో ఉన్న మాదిరిగా రైతు భరోసా కేంద్రాల యందు యూరియాని స్టాక్ ఉంచడం జరిగిందన్నారు

అనంతరం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు ఈ ఎన్నికైన వారిని శాలువతో సన్మానించి పూలమాల వేశారు కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల వైకాపా నాయకులు రాష్ట్ర వైసీపీ ఉపాధ్యక్షుడు చౌడేపల్లి జెడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు వైస్ ఎంపీపీలు సుధాకర్ రెడ్డి మాజీ జడ్పిటిసి రుక్మిణమ్మ మాజీ బోయకొండ చైర్మన్ మిద్దిట్టి శంకర్ నారాయణ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి సర్పంచులు జయసుధమ్మ , సం%ఎ%షీర్, దొనపల్లి వెంకటరెడ్డి, జంగాలపల్లి రమణ, వెంగళపల్లి శేఖర, వైఎస్ఆర్సిపి నాయ

# రైతుకు దన్నుగా కూటమి ప్రభుత్వం

# అన్నదాత సుఖీభవా... పథకానికి శ్రీకారం..

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏపీ సీఎం చంద్రబాబు**

**మాటల కాదు.. చేతల్లోనే..**

**సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి చూపుతున్న వైనం ...**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరు (ఢిల్లీ): 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.., అధికారంలో కొచ్చిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవా పథకాన్ని అమలుపరచి అన్నదాతకు దన్నుగా నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఏ.పీ సర్కార్ కృషిని ఓ ప్రకటనలో కొనియాడారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవా –పీ.యం కిసాన్ పథకాన్ని ప్రారంభించడం పై హర్ష వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా–పి.యం.కిసాన్ పథకానికి శ్రీకారం చుట్టి, రైతన్నల విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని నిరూపించారని తెలిపారు. ఇది మా ప్రభుత్వ దార్శినికతకు నిదర్శనమన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా...,

పెట్టుబడి నిధి కింద ఏటా మూడు విడతలుగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, రైతులను ఆదుకునే దిశగా ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలోని సుమారు 46,86 లక్ష మంది అన్నదాతలకు 3,174,43 కోట్ల రూపాయలను జమ చేయడం హర్షనీయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా పథకాన్ని ప్రారంభించి, రైతన్నల దన్నుగా నిలిచారని కొనియాడారు. మామిడి రైతుల విషయంలోనూ ఏపీ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు.., సత్ఫలితాలు ఇచ్చాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.., రైతన్నల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ



మంత్రి అచ్చెన్నాయుడుకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు ఐక్యమత్యంగా ప్రజలకు చేరువ చేయాలని, వారి జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన పిలుపునిచ్చారు.

# దృఢ సంకల్పానికి మరో పేరు మోహన్ బాబు విశ్వవిద్యాలయం







**ఘనంగా మోహన్ బాబు విశ్వవిద్యాలయం రెండవ కాన్వకేషన్ డే**

చంద్రగిరి: విద్యార్థులలో ధృడ సంకల్పాని పట్టుదల, సాంకేతిక విజ్ఞానాభివృద్ధి, మానవ సేవకు మరో పేరు మోహన బాబు విశ్వవిద్యాలయం అని రాజ్యసభ సభ్యులు ప్రఫుల్ పటేల్ అన్నారు. చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్ లో ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయం 2వ కాన్వకేషన్ డే, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల 14 వ గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రఫుల్ పటేల్ పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత హిందీ అకాడమీ చైర్మన్ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ హాజరయ్యారు. అతిధులకు యంబియు ఛాన్సర్ డాక్టర్ మోహన్ బాబు, ప్రో ఛాన్సర్ మంచు విష్ణు, వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ నాగరాజ రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, రిజిస్టార డాక్టర్ సారధి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్సిసి విద్యార్థులు బ్యాండ్ మేళంతో అతిధులను సభా వేదిక వద్దకు తీసుకుని వెళ్లారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రఫుల్ పటేల్ మాట్లాడుతూ మోహన్ బాబు విలక్షణమైన సినీ నటుడే కాక ఓ గొప్ప విద్యాసంస్థల అధినేతగా పేరు గడిచారని చెప్పారు. మంచు విష్ణు కు సరి అయిన పోటీ దారు మంచు మోహన్ బాబు అని చెప్పి అందరిని నవ్వించారు. విద్యను వ్యాపార ధ్వనిలో కాక సేవాభావంతో పేద విద్యార్థులకు కూడా చదువుకునే అవకాశం కల్పించడం మోహన బాబు విశ్వవిద్యాలయం ప్రత్యేకతగా చెప్పవచ్చున్నారు. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయంగా మోహన్ బాబు విశ్వవిద్యాలయం పేరు సంపాదించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. మోహన్ బాబు మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు రూపాంతరం చెందిందని తెలిపారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయం ద్వారా ప్రముఖులైన ఇద్దరికీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రో ఛాన్సర్ మంచు విష్ణు మాట్లాడుతూ చదువును ఒక మహా యజ్ఞం గా భావించి మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో పేద విద్యార్థులతో పాటు అన్ని వర్గాల వారికి విద్యను అందిస్తున్నట్లు వివరించారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు ఆనందన్ శివమణికి, విశిష్ట రాజకీయ నాయకుడు, ప్రముఖ పాత్రికేయుడు మహారాష్ట్రకు చెందిన లోక్ మత్ పత్రిక అధ్యక్షుడు విజయ్ జవహర్ దార్ధాలకు మోహన్ బాబు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ల ను అందించింది. యంబియు ద్వారా 866 మంది విద్యార్థులు, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగు కాలేజి నుండి 1698 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పట్టాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులు పట్టాలు అందుకొని బాహ్య ప్రపంచంలోకి వెళుతుండటం ఎంతో ప్రశంశనీయమని అతిథులు కొనియాడారు

# పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ చెక్కు రైతులకు అందజేత జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు





శ్రీకాళహస్తి ఆగస్టు 2, మనం న్యూస్, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, వ్యవసాయ శాఖ జెడి ప్రసాద్ ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. తొలుత రైతుల కోసం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెలెను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించి అక్కడ రైతులు సమస్యలపై చర్చించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన వివిధ రకాల పండ్లతో ఆకర్షణీయమైన ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ వేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పాలాభిషేకం చేసి చంద్ర దాత సుఖీభవ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి చెక్క ను రైతులకు ఎమ్మెల్యే, కలెక్టర్ అందించారు.

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో లక్ష 34 వేల మంది రైతులకు 106 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ కింద అందిస్తున్నట్లు వెల్లడించారు. ఏదైనా కారణం చే పథకం కింద డబ్బులు రాకపోతే నిరాశ వద్దని, మళ్లీ అక్టోబర్లో అలాంటి రైతులకు అందుతాయన్నారు. అయితే ఎందుకు రాలేదనేది వ్యవసాయ అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న భూ వివాదాలు పరిష్కరించుకొని తాతల పేరులో ఉన్న భూములను మీ పైకి మార్చుకొని లబ్ధి పొందాలని సూచించారు. రైతుల బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేకపోతే ఆ బాధ్యత వ్యవసాయ శాఖ దే అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 1010 వరి రకం పండించవద్దని కలెక్టర్ రైతులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటూ డ్రిప్ ఇరిగేషన్, డ్రోన్ వ్యవసాయం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అవకాశాలు అంది పుచ్చుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ జెడి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్ని ఎకరాలు ఉన్న రైతులు ఈ పథకం కింద అర్హులే అని, మిగతా పథకాలు లాగా ఇక్కడ ఎక్కువ భూమి ఉంటే రాదనేది అపోహ అన్నారు. ఏదైనా సమస్య ఉంటే రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతలకు పండగ రోజు అని, రాష్ట్రంలో గత వైసిపి పాలన మూలంగా అప్పులు కుప్పగా ఉన్న ఆర్థిక కష్టాలు వెంటాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు అన్నదాతలకు అన్ని రకాలుగా సహాయాలు అందిస్తున్నారని, సీఎంకు రుణపడి ఉందామన్నారు. రైతు పంటలు నిల్వ చేసుకునేందుకు గోడౌన్స్ ఆవశ్యమని, ప్రతి మండలంలోను ఏర్పాటు చేస్తామన్నారు. అన్నదాతలకు అండగా నిలవడమే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యమని, గత వైసిపి పాలనలో జగన్ రైతుల గొంతు నొక్కితే నేడు సీఎం చంద్రబాబు అన్నదాతలకు అండగా ఉంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర గ్రీనరీ బ్యూటిఫికేషన్ సంస్థ చైర్మన్ సుగుణమ్మ, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, శ్రీకాళహస్తి ఏడి రమేష్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ స్థానిక నాయకులు తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి, కంటా రమేష్, చెంచయ్య నాయుడు,, మునిరాజా నాయుడు, చలపతి నాయుడు, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోంది

**మణీంద్రం ఎంపీటీసీ స్థానం ఉపఎన్నికను రీ షెడ్యూల్ చేయాలి**

**డీసీసీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ వినతి**

**కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడి పట్ల కలెక్టర్, ఎస్పికి ఫిర్యాదు**



ఎస్ ఆర్ పురం ఆగస్టు 02 మనం న్యూస్...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ప్రజాస్వామ్య%శీ% అపహాస్యం పాలవుతోందని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ ఆరోపించారు. రామకుప్పం మండలం పరిధిలోని మణింద్రం ఎంపీటీసీ సెగ్మెంట్ ఉపఎన్నిక నామినేషన్ దాఖలు సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై టిడిపి నాయకులు దాడి చేసిన విషయం విధితమే. ఈ క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి బీవీ శివశంకర్ తదితరులు దాడి సంఘటనకు సంబంధించిన బాధ్యులను అరెస్ట్ చేయడం, ఉప ఎన్నికను రీ షెడ్యూల్ చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి శివశంకర్ విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో ప్రజాస్వామ్యానికి బదులు రౌడీ రాజ్యం కొనసాగుతోందని ఆరోపించారు. రామకుప్పం మండలం మణింద్రం ఎంపీటీసీ సెగ్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున గీత అనే మహిళ నామినేషన్ వేసేందుకు కార్యాలయంలోనికి వెళ్తుండగా, అక్కడున్న రామకుప్పం మండల టిడిపి అధ్యక్షులు ఆనందరెడ్డి, అతని అనుచరులు తమ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. అంతటితో ఆగకుండా ఏక వచనంతో దుర్భాషలాడుతూ తమ ఇద్దరితో పాటు, కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల గోపిపై విచక్షణారహితంగా భౌతిక దాడులు దిగడం, కారు అద్దాలను ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఆ దాడిలో తమ పార్టీ కుప్పం ఇంచార్జ్ ఆవుల గోపికి తలపై రక్త గాయాలయ్యాయని, ఇంత జరుగుతున్నా రామకుప్పం మండల పోలీసులు పట్టించుకోకుండా చోద్యం చూస్తూ నిలబడ్డారని పేర్కొన్నారు. అలా భయానక వాతావరణ సృష్టించి తమ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. తమపై దాడి సంఘటనను రాష్ట్ర ఎన్నికల సంఘానికి సైతం ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. దేశ విదేశాల్లో తనకు మంచి ఆదరణ ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తన సొంత నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా వీధి రౌడీలను గూండాలను పెంచి పోషిస్తున్నారని దుయ్యబట్టారు. సంబంధిత సంఘటనపై కూటమి పార్టీ భాగస్వాములైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కూటమి పాలనలో కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ఏ ఎన్నికల్లోనూ కనీసం నామినేషన్ వేసేందుకు ఏ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ముందుకొచ్చే పరిస్థితి లేదన్నారు. తమ పార్టీకి ప్రజల్లో మద్దతు ఉంటే బేషరత్తుగా అన్ని రాజకీయ పార్టీ అభ్యర్థులతో పోటీపడి గెలవాలని, అందుకు విరుద్ధంగా దౌర్జన్యాలు, దాడులతో ఏకగ్రీవం చేసుకోవాలని చూడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కేవలం ఉప ఎన్నికల్లోనే ఇలాంటి వాతావరణం సృష్టిస్తే, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి వాతావరణం నెలకొంటుందో ఊహించుకోవచ్చన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తమపై దాడులకు పాల్పడ్డ ఆనందరెడ్డి , ఆయన అనుచరులను తక్షణమే అరెస్ట్ చేసి, మణింద్రం ఎంపీటీసీ స్థానం ఉప ఎన్నికను రీ షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, ప్రభాకర్, పరదేశి, కందుకూరి హుమేష్, చిన్నమల్లప్ప, చిట్టిబాబు, మహిళ నాయకురాలు కుమారిరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ రిటైర్డ్ ఉద్యోగి చెంగయ్య మృతి దేహానికి నివాళి అర్పించిన డాక్టర్ కోలార్ ప్రకాష్



వెదురుకుప్పం. మనం న్యూస్ ఆగస్టు 2 :వెదురుకుప్పం మండలం మంబెడు పంచాయతీ బాంబేడు దళిత వాడ లో పెద్దపాళ్యం చెంగయ్య మృతి దేహానికి నివాళి అర్పించిన తెలుపుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కోలారు ప్రకాష్. నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇవ్వడం జరిగింది. డాక్టర్ ప్రకాష్ వెంట బోడిరెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, మార్ కొండయ్య, బాదురు వాసు, చిరంజీవి, ప్రకాష్, లోకనాథం, పరమేష్, పోతగంటి సాయి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి ని కలసిన బీసీ రాష్ట్ర నేత



సోమల ఆగస్టు02 మనం న్యూస్: మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని వైఎస్ఆర్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమల మండలం చింతల వారి పల్లె కు చెందిన వెంకటరమణ శనివారం కలిశారు. సదుం మండలం లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటరమణ ఎమ్మెల్యే ను కలసి జిల్లాలో పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బీసీ కమిటీల పై వివరించారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ పటిష్టత కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఆయనను ఎమ్మెల్యే అభినందించి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నియోజకవరానికి బీసీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## హార్సిలీకొండపై డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**



బి.కొత్తకోట ఆగష్టు 2 మనం న్యూస్: మండలంలోని ప్రముఖ పర్యటక కేంద్రమైన హార్సిలీహిల్స్ కొండపైన మదనపల్లి డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో శనివారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు సీఐలు, 5 మంది ఎస్.ఐలు, 50 మంది పోలీస్ సిబ్బందితో హార్సిహిల్స్ కొండపైన ఉన్నటువంటి హొటల్స్, లాడ్జిలు మరియు రిసార్ట్ మొదలైన వాటిని ఆకస్మిక తనిఖీ చేసి వాటి యజమానులకు రూములు అద్దెకు ఇచ్చే సమయంలో వారి నుండి తగిన గుర్తింపు పత్రాలు తీసుకొని ఇవ్వాలని సూచించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదని తెలియజేశారు. కొండపైన ఉన్న వ్యూ పాయింట్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, కొండపైకి వచ్చు మోటార్ సైకిల్ వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, వెహికల్ చెకింగ్ చేస్తూ హెల్మెట్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. అదేవిధంగా సరైన పత్రాలు లేని 14 వాహనాలను సీజ్ చేశారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించి, పర్యాటకులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి మహేంద్ర హెచ్చరించారు. హొటల్స్, లాడ్జిల నిర్వాహకులు పర్యాటకశాఖ ఆదేశానుసారం నడుచుకోవాలని సూచించారు.

## నా (నీ) రాజనం...అన్నదాత సుఖీభవ...!

**బాబు పాలన పై వెల్లువెత్తిన హర్షతీరేఖాలు**



చిన్నగొట్టిగల్లు (యర్రవారిపాలెం)ఆగస్టు 2మనం న్యూస్ :కూటమి ప్రభుత్వం ఏడాది సూపరిపాలనలో అమలు చేసిన అన్నదాత సుఖీభవ పథకంతో రాష్ట్ర జనాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నీరాజనాలు పలికారు. శనివారం ఎర్రావారిపాలెం మండల. తహసీల్దార్ పరమేశ్వరస్వామి మాట్లాడుతూ సాదారణ రైతు కుటుంబం వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. హార్టీ కల్చర్ అధికారిణి ఆసియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతులు కోసం సబ్సిడీ ద్వారా పని ముట్లు, యూరియా, ట్రాక్టర్లు, వేరుశనగ విత్తనాల ను అందిస్తున్నది అన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో యర్రావారిపాలెం మండలం లో 4,944 మంది రైతులకు 3.43 కోట్లు రూపాయలు మంజూరు చేశారన్నారు. మండల కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని వారి కష్టాలకి వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రికి ఘన వీడ్కోలు



శ్రీకాళహస్తి, ఆగస్టు 2, మనం న్యూస్: తిరుమల పర్యటన నిమిత్తం విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తిరుగు ప్రయాణమైన కేంద్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి నితిన్ గట్కరిని రేణిగుంట విమానాశ్రయం నందు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి ప్రసిద్ధి చెందిన కలంకారి శాలువాతో సన్మానించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటం అందించారు, నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్రమంత్రికి గడ్కరీకి వినతి పత్రం అందించారు. ఆయనతోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు వీడ్కోలు పలికారు.

## వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీ గా మల్లికార్జున్ గౌడ్



శ్రీకాళహస్తి, ఆగస్టు 2, మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన తిరుకాల మల్లికార్జున్ గౌడ్ ను రాష్ట్ర సోషల్ మీడియా విన్ జాయింట్ సెక్రెటరీగా నియమించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర సోషల్ మీడియా విన్ జాయింట్ సెక్రెటరీగా నియమించినందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి తిరుపతి ఎంపీ గురుమూర్తికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను క్రమం తప్పకుండా పాటిస్తానని, కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకు వెళతానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



## అవధాన బాల భాస్కరము పుస్తక పరిచయం

**శతావధాని ఉప్పలధడియం భరత్ శర్మ**

తిరుపతి ప్రెస్ క్లబ్ ఆగస్టు 2 మనం న్యూస్ : అవధాన విద్యలోని పలు రకాల విన్యాసాలకు నిలయం "అవధాన బాల భాస్కరము" పుస్తకమని తిరుపతికి చెందిన శతావధాని, ప్రవచనకర్త ఉప్పలధడియం భరత్ శర్మ అన్నారు.తిరుపతి ప్రెస్ క్లబ్లో శనివారం శతావధాని ఉప్పలధడియం భరత్ శర్మ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు తాను దేశ విదేశాల్లో 3 శతావధానాలు, 87 అష్టావధానాలు నిర్వహించానని తెలియజేశారు. అందులో భాగంగా మొదటి యాభై అష్టావధానాలను "అవధాన బాలభాస్కరము" పేరుతో పుస్తక రూపంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ పుస్తకాన్ని గత నెల 25 26 27 తారీకుల్లో తనకు గురువు అయిన త్రిభాషా మహా సహస్రావధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ వారణాసిలో నిర్వహించిన శతావధానంలో ఆవిష్కరించారన్నారు. కాగా తెలుగు భాష పట్ల మక్కువ గల విద్యార్థులకు, తిరుపతి ప్రజలకు ఈ "అవధాన బాలభాస్కరము" పుస్తకాన్ని ఈ సందర్భంగా పరిచయం చేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా అవధాన బాలభాస్కరము పుస్తకాన్ని ప్రదర్శించి, వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో "అవధాన బాల భాస్కరము"పుస్తక ప్రచురణకు ఆర్థిక, హార్దిక సహకారం అందించిన ఏబిసీసీ సభ్యురాలు కిడాంబి ప్రమీలమ్మ, శ్రీ చక్ర హాస్పిటల్స్ మరియు వుడ్సైడ్ హెూటల్స్ అధినేత డాక్టర్ అర్చన, పుస్తకానికి ముందుమాట రాసిన శతావధాని ఆముదాల మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శతావధాని భరత్ శర్మ వారిని శాలువాలతో సత్కరించారు

## రాష్ట్ర వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి ని అభినందించిన మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు..



బంగారుపాళ్యం ఆగస్టు 2 మనం న్యూస్: బంగారుపాళ్యం మండలానికి చెందిన ఏ. కిషోర్ కుమార్ రెడ్డి ని రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డిని పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లలిత థామస్, జడ్పీ మాజీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా, మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, తగ్గువారిపల్లి సర్పంచి పి.వాణిప్రియ, బంగారుపాళ్యం ఉప సర్పంచ్ ఆర్. కామరాజు, నియోజకవర్గ డాక్టర్ల విభాగ అధ్యక్షులు డాక్టర్.మణిరాజ్, బంగారుపాళ్యం మండల యువత అధ్యక్షులు గజేంద్ర , సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా తదితరులు శాలువాలు కప్పి, బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తాను పార్టీ ఆవిర్భావం నుంచి వైయస్సార్సీపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీలో అంచలంచెలుగా ఎదిగిన తనకు ఈ దినం రాష్ట్రస్థాయిలో పదవి రావడం తనకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీ కోసం మరింతగా పోరాటం చేసి 2029వ సంవత్సరంలో తిరిగి రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు.

## అప్పుల బాధ తట్టుకోలేక రైతు ఆత్మహత్య.



బంగారుపాళ్యం ఆగస్టు 2.మనం. న్యూస్: బంగారుపాలెం మండలం తంబుగాని పల్లి గ్రామానికి చెందిన మధు నాయుడు వయస్సు 37 సంవత్సరాలు (తండ్రి )సురేంద్ర నాయుడు ఇతను ఆవుల షెడ్డు నిర్మాణానికి గాను, 22 ఆవులను కొనుక్కుని జీవనోపాధికి ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో కొంతమేర అప్పు చేసుకున్నాడు. ఆవులు కాలక్రమేనా చనిపోతుండడంతో అప్పు తీర్చే పరిస్థితి లేక ఇతను జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం ఉరి వేసుకుని చనిపోవడం జరిగింది. ఇతని మా భార్య మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు బంగారుపాలెం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇతనికి సుమారు 35 లక్షల అప్పు ఉన్నట్లు తెలిపారు. దీనిపై బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో సీఐ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేయడం జరిగింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బుచ్చినాయుడు కండ్రిగ బాల్యవివాహాలతో మాతృ మరణాలు శిశు మరణాలు.



బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో అధికముగా యుక్త వయసులోనే వివాహాలు గర్భవతులు అధికంగా ఉన్నందువలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ మరియు డాక్టర్ మురళీధర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు మండలంలోని పల్లమాల ఉన్నత పాఠశాల నందు బాలికలు అందరికీ యుక్త వయసు వివాహాల పైన జరిగేటటువంటి అంశాలను, అనర్థాలను వారికి అవగాహన కల్పించడమైనవి.బాలికలందరూ శారీరకముగా మానసికముగా ఆర్థికముగా ఎదిగిన తరువాత అంటే 21 సంవత్సరంలో నిండిన తరువాత అదే మగ పిల్లలకైతే 25 సంవత్సరములు నిండిన తరువాత వివాహం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సంసారము ఆరోగ్యవంతమైన పిల్లలు ఆనందదాయకమైన కుటుంబము ఆర్థికంగా స్థిరత్వం కలిగినటువంటి వంశాభివృద్ధి ద్వారా మాతృ మరణాలు శిశు మరణాలను లేనటువంటి సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చు.శారీరకముగా ఎదగకముందే వివాహము జరిపించినట్లయితే రక్తహీనతతో, గర్భస్రావంతో, వ్యాధినిరోధక శక్తి లేక అనేక రుగ్మతలకు గురై కాన్పు కష్టమై మాతృ మరణము సంభవించే అవకాశం ఉంది, అలాగే తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం వలన వారు కూడా అనేక రకాల రుగ్మతలకు గురై శిశు మరణం సంభవించే అవకాశం ఉంటుంది. కాబట్టి శారీరకంగా ఎదిగిన తర్వాతనే వివాహం జరిపించాలి.మానసికంగా ఎదగకకు ముందే వివాహం చేయడం వలన కుటుంబంలో కలహాలు ఏర్పడి భర్తతో మనస్పర్థలు ఏర్పడి కుటుంబము విచ్ఛిన్నమై విడాకులు వరకు వెళ్లే పరిస్థితి ఏర్పడవచ్చు.ఆర్థికంగా నిలదొక్కుకోలేక వివాహం చేసుకున్నట్లయితే పరిస్థితుల ప్రభావం వలన ఏదైనా ప్రమాదము సంభవించినప్పుడు భర్తకు కుటుంబానికి అండగా ఉండలేక చెడు మార్గంలో వెళ్లే అవకాశాలు ఉంటాయి.

వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని శారీరకంగా మానసికంగా ఆర్థికంగా ఎదిగిన తర్వాతనే వివాహాలు చేసినట్లయితే మంచిదని భారతీయ చట్టము ఏర్పాటు చేయడం జరిగినది.దీనిని అతిక్రమించి వివాహము జరిపించినట్లయితే వారి తల్లిదండ్రులకు వివాహానికి హాజరైన వారికి వివాహం జరిపించిన పురోహితునికి శిక్ష అర్హులు అవుతారని ఈ చట్టం సారాంశం.కాబట్టి ప్రతి ఒక్కరూ వారు చదువుకొని ఆర్థికంగా ఉద్యోగంలో నిలదొక్కుకున్న తర్వాత వివాహము చేసుకోవాలని తెలిపారు.

## ఉరుసు ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నల్లారి కిషోర్**



కలికిరి ఆగస్టు 2 మనం న్యూస్ :కలికిరి మండలం మహల్ లో ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం మతపెద్దలు సయ్యద్ మహమ్మద్ బాషా బుఖారి సాహెబ్ భర్శి ఆయనకు సాదర స్వాగతం పలికారు. ముస్లిం సాంప్రదాయ తలపాగా ధరించి ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహల్ మాజీ సర్పంచ్ మహమ్మద్ అలీ మండల మైనార్టీ అధ్యక్షుడు మున్వర్ అలీ, మహల్ నిజముద్దీన్ డాక్టర్ సయ్యద్ జమాలుల్లా బుఖారి, సయ్యద్ రియాజ్ బుఖారి, సయ్యద్ ఫయాజ్ బుఖారి, సయ్యద్ మహమ్మదుల్లా బుఖారి, సయ్యద్ సాదికుల్లా హుసేని, కలికిరి మండల పార్టీ అధ్యక్షుడు నిజాముద్దీన్, ఏఎంసీ చైర్మన్ మాలతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సనావుల్లా, టిడిపి నేత సూర్య ప్రకాష్, టిడిపి మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ వైజాగ్ భాష,కలకడ జీలాని, ఏఎంసి కలకడ మండల మార్కెట్ డైరెక్టర్ అలీ, ఇర్ఫాన్ భాష, ఐ టి డి పి అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్, కె. ఆదం షేర్ ఖాన్ మాజీ సర్పంచ్ పెద్దన్న, కోట వెంకటరమణ, హరి, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు వాసునూరి చంద్రశేఖర్, టిడిపి కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేయండి.

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**మీకు ఏమికవాల్లన్న నేను ఉన్న ఎవరికి బయకడకండి లిమీమల్ని ఎవరు భయపెట్టిన న నాకు చెప్పండి**

**ప్రజాదర్బార్ లో శనివారం నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ నాయకులతో చిత్తూరు పేద ప్రజల ఆశాజ్యోతి**



(చిత్తూరు,ఆగస్టు2మనం న్యూస్) : తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను నాయకులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా వందశాతం పూర్తి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంపై ఎమ్మెల్యే శనివారం సాయంత్రం నియోజకవర్గంలోని క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్లస్టర్, డివిజన్ బూత్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గంలో చాలా వరకు పూర్తి చేసిన ఆ మేరకు యాప్ లో అప్లోడ్ చేయకపోవడంతో రాష్ట్రస్థాయిలో నియోజకవర్గ వెనకబడిందన్నారు. క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ లు, సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో అప్లోడింగ్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలకు సంబంధించి అధిష్టానం నుంచి వచ్చే ప్రతి ఆదేశాన్ని క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు చేయాలని, ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలన్నారు. ఆన్ లైన్ ప్రక్రియ తక్కువగా జరిగిన డివిజన్లపై ప్రత్యేకంగా సమీక్షించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, అధికార ప్రతినిధి వి.సురేంద్ర కుమార్, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టే ప్రతి పథకాన్ని ఏడు మండలాలకి చెక్కులు అందిస్తున్న సత్య వేడు



శాసనసభ్యులు ఎమ్మెల్యే తిరుపతి జిల్లా సత్యవేడు మండల కేంద్రంలోని బేరి శెట్టి కళ్యాణ మండపంలో జరిగిన అన్నదాత సుఖీభవ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రైతులకు చెక్కులను అందజేస్తున్న సత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం గారు జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ శ్రీ కోనేటి సుమన్ కుమార్ చిత్తూరు ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ శ్రీ సుందరామిరెడ్డి గారు మరియు అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

**అన్నదాత సుఖీభవ పథకం లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్.**



కలికిరి ఆగస్టు 2 మనం న్యూస్ :రైతు సంక్షేమమే కూటమి పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రంలో అన్నదాత సుఖీభవ పథకం లాంఛనంగా ప్రారంభించారు. కేవీకే అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు అందించిన పరికరాలను, ప్రకృతి వ్యవసాయం కింద రైతులు పండించిన పంటలు, పలు రకాల కూరగాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం వాటా 2వేలు అన్నదాత సుఖీభవ" పథకం కింద రాష్ట్ర ప్రభుత్వ వాటా 5వేల రూపాయలతో కలిపి, మొదటి విడత 7వేల రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. ఆరుగాలం శ్రమించి తన స్వేదం ధారబోసి పండించే పంటతో ప్రతి ఒక్కరికీ ఆహారం లభిస్తుందని అన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. అటువంటి రైతు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 38,490 మంది రైతులు గాను 26.93 కోట్లు రైతులకు ఆర్థిక లబ్ధి చేకూరనున్నట్లు ఆయన తెలిపారు. ఇది తొలి విడత మాత్రమేనని మరో రెండు విడతల్లో ప్రతి రైతుకు 13వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు వ్యవసాయ పెట్టుబడి సహాయం అందించనున్నట్లు తెలిపారు.

## ఆటో డ్రైవర్ పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



మదనపల్లి,ఆగస్టు 2, మనం న్యూస్.మదనపల్లె టౌన్ చిత్తూరు బస్టాండు సర్కిల్ ఆజాద్ ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ పఠాన్ ఫయాజ్ ఖాన్ జన్మదినం శనివారం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సమక్షంలో ఘనంగా జరిగింది. ఆటో యూనియన్ నాయకులు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు నిస్సార్ అహమ్మద్ కు ఆత్మీయ స్వాగతం పలికారు. పూలబోకేలు అందించి దుశ్శాలువతో సన్మానించారు. వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సమక్షంలో పఠాన్ ఫయాజ్ ఖాన్ పుట్టిన రోజు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నిస్సార్ అహమ్మద్ చేతులమీదుగా అన్నదానం నిర్వహించారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు సూరి, మోహన, అష్రఫ్ అలీ, జీలానీ బాషా, ఖాదర్ బాషా, ఎహసాన్ హబీబ్, మహేశ్, యూనస్, రెహమాన్, శారదా రెడ్డి, నాగమణి, అబ్దుల్లా, పవన్, చిన్నా మరియు ఆటో యూనియన్ నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ బాణావత్ మునీంద్ర నాయక్



పుంగనూరు ఆగస్టు 2 మనం న్యూస్: పుంగనూరు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం పాఠశాలను ఆకస్మికంగా విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క విద్యాభ్యాసం వసతులు అడిగి తెలుసుకున్నారు పుంగనూరు మండలం ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ సభ్యులు రామయ్య, చిన్న రాయుడు, ఆయుబ్ ఖాన్ లతో కలిసి పాఠశాలను సందర్శించారు ముఖ్యంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు రావడం జరుగుతుందన్నారు బాలికల్లో క్రమశిక్షణతో ఉండడం వల్ల జీవితంలో ఉన్నతంగా ఉంటారని వారికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు ప్రభుత్వము బాలికల యొక్క విద్య కొరకు ఎంత డబ్బు నైనా వెచ్చించడానికి సిద్ధంగా ఉందని కాబట్టి బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగ అవకాశాలు తెచ్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్, ఎంఈఓ, ప్రిన్సిపల్ వాసిఫా ఫాతిమా, మండల్ ఎస్సీ ఎస్టీ కమిటీ కన్వీనర్ సభ్యులు రామయ్య, చిన్న రాయుడు, రెడ్డి నాయక్, మనీ, రామకృష్ణ,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ %ఒ% ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



చౌడేపల్లి ఆగస్టు 2 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రావణమాసం శనివారం విశేష పూజలు నిర్వహించారు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు అలంకరణ గావించారు అలంకార ప్రియుడు వేణుగోపాల స్వామిని అత్యంత సుందరంగా అలంకరించారు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఉభయ దారులు ఆధ్వర్యంలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయి

**గువ్వల రమేష్ రెడ్డి**



చౌడేపల్లి ఆగస్టు 2 మనం న్యూస్: కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని రెండు విధాలా చూస్తోందని సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందుతాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు శనివారం ఆయన పెద్ద కొండా మరి దిగువపల్లి సచివాలయాల్లో జరుగుతున్న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం అదేవిధంగా నూతనంగా మంజూరైన వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గువ్వల రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను గురించి హామీ ఇచ్చారని ప్రస్తుతం సంవత్సర కాలంలోనే నెరవేరుస్తున్నట్లు ఆయన వివరించారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా మొదటి విడత లోనే రైతు కుటుంబానికి రూ 7వేలు బ్యాంకులో జమ అవుతుందన్నారు సంక్షోభంలో నూ సంక్షేమ బాట పడుతున్నట్లు వివరించారు రైతులు పింఛనుదారులు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి బోయకొండ సుబ్బు సోము రెడ్డి పవన్ కుమార్ రెడ్డి ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుకులు కార్యకర్తలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారి ఆదేశాలతో ఏర్పేడు



ఆగస్టు 02 మనం న్యూస్: ఏర్పేడు మండలం వెంకటంపాలెం %ఒ% బండివానిపల్లి %ఒ% పరమాలపల్లి గ్రామములో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమము లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచినారు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు గారు %ఒ% రెడ్డివారి గురువారెడ్డి గారు %ఒ%పున్నారావు గారు, రాఘవేంద్ర, , కేశినేని సుబ్రహ్మణ్యం,, నాగేశ్వరరావు, మహేష్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు ,జగదీష్, కృష్ణయ్య, చిరంజీవి, తంగావేలు, చలపతి, ప్రవీణ్, నరేష్, %జూ% హరిక్రిష్ణ,మల్లిఖార్జున్, మాధవయ్య, క్రిష్ణవేణి, హంస, రాజగోపాల్, %ఎన్% రమణయ్య, రచటి సుబ్రహ్మణ్యం, హరి , జయప్రకాశ్ నారాయణ, మునయ్య, రాజగోపాల్, మనోహర్ నాయుడు %స్త్ర% సుబ్బు యాదవ్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు %ఒ%కార్యకర్తలు మరియు వెంకటంపాలెం %ఒ% బండివానిపల్లి %ఒ% పరమాలపల్లి టీడీపీ నాయకులు పాలుగున్నారు

## రాష్ట్ర వైసీపీ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీగా. కిషోర్ కుమార్ కి ఎమ్మెల్యే సన్మానం



బంగారుపాలెం ఆగస్టు 2. మనం న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షులు మేరకు. జిల్లా మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో. ఎంపీ మిథున్ రెడ్డి. సలహాలతో. మన పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమారు. మాజీ ఎమ్మెల్యే లలితా కుమారి. జడ్పీ మాజీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి. సర్పంచి. వాణి ప్రియ. మండల యూత్. అధ్యక్షులు గజేంద్ర. వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు నా తోటి కార్యకర్తలు ఆశీస్సులతో శనివారం పాలేరు గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో సోషల్ మీడియా రాష్ట్ర వింగ్ జాయింట్ సెక్రెటరీ కిషోర్ కుమార్ రెడ్డికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నాకు ఈ పదవి వచ్చినందుకు ప్రతి ఒకరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో పలు వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్

**దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి...**

**నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు బ్యాంకులను సందర్శించి భద్రతా ప్రమాణాలు తనిఖీ చేయాలి....**

**ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐ.పి.ఎస్.**

**అత్యవసర కాల్స్ నంబర్లు, మీ బ్యాంకులకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లను స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి....**

**మీ బ్యాంకుల సీసీటీవీ కెమెరా డేటాను క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకోవాలి...**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ.ఎ.ఎస్.**





(చిత్తూరు,ఆగస్టు2,మనం న్యూస్):-చిత్తూరు జిల్లా పోలీసు శాఖ మరియు జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా స్థాయి బ్యాంకులు మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ (ఎన్‌బిఎఫ్సీలు) భద్రతపై ఈరోజు జిల్లా పరిషద్ మీటింగ్ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ మరియు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్, ఐ.ఎ.ఎస్ గారు అధ్యక్షత వహించగా, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకుల మేనేజర్లు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థల ప్రతినిధులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ హాజరయ్యారు.

ఈ సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలపై చర్చ జరగింది: 1. భౌతిక భద్రతా ఏర్పాట్లు2.బ్యాంకుల పాత్ర %-% సైబర్ నేరాల నివారణలో3. అంతర్గత మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలుఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ... బ్యాంకుల శాఖలు మరియు ఏటిఎంల వద్ద గరిష్ట భద్రత అవసరమని, నిబంధనలకు అనుగుణంగా భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అన్ని శాఖల వద్ద 24 గంటల ఆయుధాలతో ఉన్న భద్రతా సిబ్బంది ఉండాలి. క్యాష్ చెస్ట్ బ్రాంచులకు ప్రత్యేక గార్డులు ఉండాలి. రాత్రివేళలలో అధిక ప్రమాద ఉన్న శాఖలకు ప్రత్యేక నైట్ గార్డులు నియమించాలి. గార్డుల రొటేషన్ విధానం ఉండాలి, వారు అప్రమత్తంగా ఉన్నారా లేదా అన్న విషయాన్ని నిబంధితంగా పరిశీలించాలి. బ్యూర్గ్లర్ అలారాలను పోలీస్ స్టేషన్ లేదా ప్రైవేట్ భద్రతా సంస్థలతో అనుసంధానించాలి. మేనేజర్ కేబిన్లు, కాషియర్ కౌంటర్లలో మౌన అలారాలు (పానిక్ బటన్స్) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. స్ట్రాంగ్‌రూమ్‌లకు టైమ్-లాక్ వ్యవస్థలు అమలు చేయాలి. డబుల్ లాకింగ్ వ్యవస్థతో డ్యూయల్ కస్టడీ పాటించాలి. క్యాష్ పరిమితులపై నియంత్రణ ఉండాలి. శాఖ మేనేజర్, భద్రతా సిబ్బంది ఫోన్ నంబర్లు వెలుపల ప్రదర్శించాలి. స్థానిక పోలీస్ గస్తీ షెడ్యూల్‌ను బ్యాంక్ మేనేజర్లతో పంచుకోవాలి. బీట్ కానిస్టేబుళ్లు రాత్రి సమయంలో గార్డుల అప్రమత్తతను పరిశీలించాలి. ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, వెంటిలేటర్లు, వాష్‌రూమ్ కిటికీలు మొదలైనవి దృఢంగా వెల్డింగ్ చేసిన ఐరన్ గ్రిల్స్‌తో మూసివేయాలి. వెనుక భాగాల్లో మోషన్ సెన్సర్లు లేదా సీసీటీవీలు ఏర్పాటు చేయాలి. షట్టర్ కట్టింగ్, వాల్ డ్రిల్లింగ్ వంటి చట్టవిరుద్ధ చొరబాట్లను పసిగట్టే అధునాతన మోషన్ సెన్సర్లు అమలు చేయాలి. హై-రిసల్యూషన్ సీసీటీవీ కెమెరాలు 24%ఇ%7 పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలి. వీడియో ఫుటేజ్‌లు కనీసం 90 రోజులపాటు భద్రంగా ఉండేలా బ్యాకప్ సిస్టమ్ అమలు చేయాలి. ప్రతీ శాఖలో ఫైర్ డిటెక్షన్ అండ్ అలార్మ్ వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలి. నగదు బదిలీ చేసే ఏజెన్సీలతో పాటు, సిబ్బందిపై బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ చేయాలి. భద్రతా ప్రమాణాలతో నగదు బదిలీకి సంబంధించిన %బూ్రా%లను పాటించాలని ఎస్పీ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ... బ్యాంకింగ్ వ్యవస్థపై పెరుగుతున్న సైబర్ దాడుల నేపథ్యంలో బ్యాంకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వినియోగదారుల మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేయాలని, %ఖ్జ% ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఫిషింగ్, విషింగ్, స్పూఫింగ్ మోసాల నివారణకు కస్టమర్లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ ఫ్రాడ్ కేసులు వచ్చిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేసేలా ఒక అంతర్గత లింకింగ్ మెకానిజం ఉండాలని తెలిపారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలపై %ూ×% ఆధారిత మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యోగుల నియామక సమయంలో పూర్తి స్థాయి వెరిఫికేషన్ జరపాలి. డ్యూయల్ అథరైజేషన్ విధానం తప్పనిసరిగా పాటించాలి. ప్రతి శాఖలో అప్రయోజకమైన ఆర్థిక లావాదేవీలపై పర్యవేక్షణ ఉండాలి. నెలకు కనీసం ఒకసారి సెక్యూరిటీ ఆడిట్ చేయాలి.పోలీసు మరియు రెవెన్యూ శాఖలు ఇటీవల జిల్లాలోని కొన్ని బ్యాంకులను తనిఖీ చేసినప్పుడు ఈ క్రింది లోపాలు గుర్తించబడ్డాయని తెలుపుతూ కొన్ని శాఖల్లో భద్రతా సిబ్బంది మోహరించలేదని, బ్యాంకుల ముందు మరియు వెనుక భాగాల్లో సీసీటీవీ పర్యవేక్షణ లేదు. ఫైర్ అలార్మ్ వ్యవస్థలు లేకపోవడం లేదా పనిచేయకపోవడం. ఆధునిక సీసీటీవీలు కాకుండా పాత రకాల కెమెరాలు ఉండటం. అలార్మ్ సిస్టమ్స్ అమలు చేయబడకపోవడం అంటూ తెలిపారు. ఈ సందర్భముగా జిల్లా అధికారులు ముఖ్య సూచనలు చేసారు: 1. అని ౖ బ్యాంకులు, ఎన్‌బిఎఫ్సీలు తక్షణమే భద్రతా లోపాలను సరిదిద్దాలి.2. నెలకు కనీసం ఒకసారి ఇంటర్నల్ సెక్యూరిటీ రివ్యూలు నిర్వహించాలి.3. అన్ని శాఖలు పోలీస్ శాఖకు భద్రతా అంశాల్లో పూర్తి సహకారం అందించాలి.4. సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాలు జరపాలి.5. %ూా ం వీ % మిషన్లు ఎక్కువగా రద్దీ ఉండే ప్రాంతాల్లో మాత్రమే ఏర్పాటు చేయాలి. 6. సెల్ఫ్-ఆడిటింగ్ ద్వారా ప్రతీ శాఖ భద్రతా ప్రమాణాలను స్వీయంగా పర్యవేక్షించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు, పలమనేరు డి.ఎస్పీ డేగల ప్రభాకర్, కుప్పం డి.ఎస్పీ పార్థసారధి, %ాణవీ% (లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్) హరీష్, జిల్లా పోలీస్ అధికారులు, బ్యాంకింగ్ మరియు నాన్ బ్యాంకింగ్ మేనేజర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎన్ మెచ్చిన తెదేపా ఆణిముత్యాలపైనే తప్పుడు కేసు నమోదు




ఎస్ ఆర్ పురం ఆగస్టు 02 మనం న్యూస్..గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం అన్నూరు పంచాయతీ అల్లాగుంట గ్రామానికి చెందిన 43 సంవత్సరాల తెలుగుదేశ పార్టీ కరుడుగట్టిన సీనియర్ కార్యకర్త నాయకుడు వడియంగాడు దానివేలు మరియు తన కుమారుడు ఐ.టి.డి.పి కార్వేటినగరం మండలం ప్రెసిడెంట్ ఎంటెక్ రవీంద్ర కుమార్ లపై వైసిపి కోవర్టులు ఎమ్మెల్యే పేరు వాడుకొని తప్పుడు కేసు నమోదు చేయించారని వీటిని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. వీటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. టిడిపి పార్టీ పెట్టినప్పుడు నుంచి తన కుటుంబం పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశామని, అనేక నష్టాలను పార్టీ కోసం పోరాడి ఎదుర్కొని మా ఎమ్మెల్యే విజయానికి కృషి చేశామని అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మేము విశ్వసించే దేవుడే చెప్పినా పార్టీ మారమని ఎన్ని ఇబ్బందులు సృష్టించిన ఎదుర్కొని ఈసారి పార్టీ విజయానికి కృషి చేస్తామని అలాగే మా ఇల్లు మొత్తం పసుపు రంగుతోనే ఉంటుందని చంద్రబాబు నాయుడు గారికి స్వయంగా వివరించి వైసిపి పార్టీకి సవాల్ విసిరామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి గారి దగ్గర నీతి నిజాయితీ కలిగిన నాయకులని కార్యకర్తలని పేరు తెచ్చుకున్నామని ఇలాంటి మాపైన తప్పుడు కేసులు పెట్టడం చాలా బాధాకరమని ఇది ఇలాగే వదిలితే వైసిపి కోవర్టుల వల్ల నిజమైన పార్టీ కార్యకర్తల మనోభావాలు ఆత్మగౌరవం దెబ్బతీస్తుందని పార్టీకి నష్టం కలుగుతుందని తెలిపారు. కావున వీటి పై క్యాష్ పిటిషన్ వేసి చట్టపరంగా న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

# దివ్యాంగుల హక్కుల పరిష్కారాల కోసం..జనసేన పార్టీ..

**ఇది మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ముందుకెళుతున్న జనసైనికులు.**



ఎస్ ఆర్ పురం ఆగస్టు 02 మనం న్యూస్..మండలంలోని లోని మేదవాడ గ్రామంలో దివ్యాంగులకు హక్కుల పరిష్కారం కోసం ఎస్ ఆర్ పురం మండలంలోని 23 పంచాయతీలలో దివ్యాంగుల సందర్శన చేసి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన జనసేన మండల కమిటీ ఇది మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ముందుకెళుతున్న జనసైనికులు. అనంతరం ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జ్ పొన్న యుగంధర్ మాట్లాడుతూ..హక్కులు స్త్రీలతో పాటు ఉచిత బస్సు సౌకర్యం దివ్యాంగులకు కూడా కల్పించాలి.దివ్యాంగుల కోసం కార్పొరేషన్ కనీసం చిన్న చిన్న షాపుల్లో కూడా ఉద్యోగం దొరకని దివ్యాంగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఆర్థికంగా ఉపయోగపడుతుంది. అదేవిధంగా ఉపాధి అవకాశాలు, దివ్యాంగుల పిల్లలకు కూడా రిజర్వేషన్ కల్పించాలి ఆయన తెలిపారు.విద్యను ప్రోత్సహించేందుకు ప్రత్యేకమైన ప్రోత్సాహాన్ని అందించాని అలాగే రిజర్వేషన్ పెంపొందించేందుకు అవకాశం కన్పించాలి.ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక ప్రతిభావంతుల కోసం కొన్ని ప్రబుత్వ ఉద్యోగాలు వారి కోసం సపరేట్గా కేటాయించాలి.ఇన్కమ్ ట్యాక్స్ పాత విధానంలో 1.5 లక్షలు అంటే 70% వరకు అదనంగా వెసులుబాటు కల్పించారు కానీ కొత్తగా ప్రవేశపెట్టినటువంటి..ఇన్కమ్ ట్యాక్స్ విధానంలో 50% అధనంగా వెసులుబాటు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి. అలాగే రాజకీయ రిజర్వేషన్ రాజకీయంలో రిజర్వేషన్ కల్పించినచో అసెంబ్లీ మరియు పార్లమెంట్ వారి సమస్యలను తెలియపరచగలరు.మానసికంగా దిన్నాంగులను హింసించేవారిపై మరియు తప్పుడు కేసులు పెట్టివారిపై లా-అండ్ ఆడర్స్ పరిసీలించి కటినమైన చట్టాలు తీసుకురావాలి తెలియజేశారు.దివ్యాంగులతో మాట్లాడుతూ యూడి ఐడి కార్డు ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్రం లోని ప్రతి యొక్క దివ్యాంగులకు సెంట్రల్ ప్రభుత్వం అందిస్తున్నవంటి యూడిఐడి క్రియేట్ చేసి అందించాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి, మండల ఉపాధ్యక్షుడు కంజేరి చందు, వైస్ ప్రెసిడెంట్ శీను, పుల్లూరు సర్పంచ్ పవన్, చార్లెస్, ఢిల్లీ, ఆరు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తోతాపురికి రు12 అమలు కోసం సంతకాల సేకరణ ఉద్యమం..

**50వేల సంతకాలతో ముఖ్యమంత్రికి సమర్పణ.**

**ఆగస్టు 11న చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద మామిడి రైతులు నల్లబ్యాడ్జీలతో నిరసన**

**జిల్లా కమిటీ తీర్మానం**




చిత్తూరు ఆగస్టు 2 మనం న్యూస్ :తోతాపురి మామిడి కి కనీసం మద్దతు ధర 12 రూపాయలు అమలు అయ్యేంత వరకు మామిడి సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగించాలని కమిటీ తీర్మానించింది. శనివారం చిత్తూరు యుటిఎఫ్ కార్యాలయంలో డాక్టర్ టీ. జనార్దన్ అధ్యక్షతన సంక్షేమ సంఘ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకే. హరిబాబు చౌదరి కార్యక్రమాలు నివేదించారు. గౌరవ అధ్యక్షులు ఆనంద నాయుడు ఉద్యమ కొనసాగింపు ఆవశ్యకత తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జనార్దన్, హరిబాబు చౌదరి లు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలను జిల్లా లోని గుజ్జు ఫ్యాక్టరీలు, రాంపులు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ఫ్యాక్టరీలు రు 5-6 చెల్లించడం, రాంపులు రు4 లోపే బిల్లులు ఇవ్వడం దుర్మార్గమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సైతం సహకారం అందిస్తున్న నేపథ్యంలో రు 12 ధర కచ్చితంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్న నేపథ్యంలో మామిడి రైతులతో రెండో దశ పోరాటానికి సన్నద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా. ఆగస్టు 4 తేదీ నుండి 10 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 50 వేల మంది రైతులతో సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టి ముఖ్యమంత్రి కి సమర్పిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు ఏర్పాటు చేయడం, సంతకాలతో తీర్మానాలు చేయడం,. తో పాటు. 11వ తేదీన గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం కూడా చేపడుతున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో మామిడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు,సి. మునీశ్వర్ రెడ్డి,పి. భారతి, బి. మురళి.కార్యదర్శులు యు. సందీప్,ఎం. లవకుమార్ రెడ్డి,కె. హరిబాబు,టి. కె. చంద్రమౌళి.. కోశాధికారి. పి. ఎల్.సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు ఎంతో శ్రేష్టం

తొట్టంబేడు, ఆగస్టు2, మనం న్యూస్: మండలంలోని చోడవరం పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాల్ని జరుపుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. అనంతరం కాసరం పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొని గర్భవతులకు, బాలింతలకు తల్లిపాలు పిల్లలకు పట్టించడం వలన కలిగే ప్రయోజనాలను వారికి అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఆర్ సి పురం లో తిరుమలరెడ్డి జన్మదిన వేడుకలు



రామచంద్రపురం :తెలుగుదేశం పార్టీ రామచంద్రపురం మండల అధ్యక్షులు మేకల తిరుమల రెడ్డి, మాధవి రెడ్డిల జన్మదిన మరియు పెళ్లిరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం రాయలచెరువు పేట గ్రామంలో సింగల్ విండో ప్రెసిడెంట్ చేకూరి జనార్దన్ చౌదరి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం శాలువతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మధుసూదన్ రెడ్డి, చేకూరి వెంకటేశ్వర ప్రసాద్, కొట్టే దనంజయ రెడ్డి, బండి విజయకుమార్ రెడ్డి, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు, కొమ్మిని ధనంజయ, కొడవటికంటి జగదీశ్,, కాలేపల్లి ప్రభాకర్, బాబాయ్య, రామమూర్తి, నరసింహా రెడ్డి, రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం జాయతీయ రహదారులకు ఇచ్చిన ప్రాధాన్యత ఏ పార్టీ ఇవ్వలేదు: చంద్రశేఖర్ రెడ్డి

**జాతీయ రహదారి 71 మదనపల్లి బాకరాపేట ప్రారంభోత్సవం పీలేరు బిజెపి నాయకులు అభినందనలు.**



పీలేరు ఆగస్టు 2 మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలతో జాతీయ రహదారులకు 29 ప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి విజయవాడలో వర్చువల్ గా ప్రారంభిస్తున్న సందర్భంగా పీలేరు జాతీయ రహదారి 71 మదనపల్లి భాకరాపేట జాతీయ రహదారిని ప్రారంభోత్సవం సందర్భంగా పీలేరు బిజెపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి నేషనల్ కౌన్సిల్ సభ్యులు బిజెపి రమణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం కడప రహదారి వద్ద నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకొని కేంద్రమంత్రి మంత్రి నితిన్ గడ్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి బాకరాపేట జాతీయ రహదారి 71 నాలుగు లైన్ల రహదారిని ప్రారంభించారని కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులకు ఇచ్చిన ప్రాధాన్యత ఏ ప్రభుత్వము ఇవ్వలేదని ఉత్తర దక్షిణ భారతదేశంలో జాతీయ రహదారులు అభివృద్ధికి ఎంతోదోహదపడుతున్నాయని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రమణ మాట్లాడుతూ 5000 కోట్ల రూపాయలలో 29 ప్రాజెక్టులో ఒకటైన మదనపల్లి బాకరాపేట జాతీయ రహదారిని కేంద్రమంత్రి నితిన్ గడ్కరి వర్చువల్ గా ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని దేశ ఔన్నత్యాని గుర్తించడానికి జాతీయ రహదారులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర నాయుడు కిసాన్ మోర్చా సభ్యులు నారాయణస్వామి, సుధారాణి మహిళా ఉపాధ్యక్షురాలు, సుదర్శన్ రెడ్డి మండలఅధ్యక్షులు పీఎం ఖాన్ మైనారిటీ అధ్యక్షులు, వెంకట నరసింహులు భాస్కర్ రెడ్డి,గోపీనాథ్ సివిరెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన డిఆర్ఓ



చిత్తూరు ఆగస్టు 2: జిల్లా సచివాలయ ప్రాంగణంలోనీ ఈవీఎం గోడౌన్ లను జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి డిఆర్ఓ కే.మోహన్ కుమార్ పరిశీలించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని సమీపంలో ఈవీఎం గోడౌన్లో రాజకీయ పార్టీ నాయకులతో కలిసి డిఆర్ఓ పరిశీలించారు ఈ సందర్భంగా సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం గోడౌన్లలో ఎలక్ట్రిఫికేషన్, కెమెరాల పనితీరును డిఆర్ఓ పరిశీలించారు. హమాలీల సహాయంతో ఎన్నికల సామాగ్రిని వరుస క్రమంలో అమర్చాలని, గోడౌన్లను శు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో శ్రీనివాస్, టిడిపి, బిజెపి, వైఎస్ఆర్సిపి, జనసేన, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, సిపిఎం అధికార ప్రతినిధులు సురేంద్ర కుమార్, అట్లూరు శ్రీనివాసులు, ఉదయ్ కుమార్, యశ్వంత్, పరదేశి, సురేంద్రబాబు, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఏఐటియుసి డిమాండ్**






వరదయ్యపాలెం, ఆగస్టు 2, మనం న్యూస్:మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ ఆటో కార్మికులు ఏఐటీయూసీ అనుబంధంగా యూత్ ఆటో యూనియన్ ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా ఆంభాకం చిన్ని రాజ్, అధ్యక్షులుగా ఎస్.కె.హుస్సేన్,ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మయ్య కార్యదర్శిగా వై.వెంకటయ్య ఉప కార్యదర్శిగా వి.పోలయ్య కోశాధికారిగా వి.చిన్నా కమిటీ సభ్యులుగా రాఘవ,వెంకటయ్య ,జాకీర్,వెంకటేశు ,జై శంకర్ ను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఆంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు వాహన మిత్ర 15 వేలు ఇస్తానని ఆటో కార్మికులకు నష్టం కలిగించే జీవో నెంబర్ 21.31 రద్దు చేస్తానని ఈ చలానాల గురించి కూడా పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు,కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఆగస్టు15 నుండి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని దీనివల్ల ఆటో కార్మికులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని,ఆటో నడుపుతున్న డ్రైవర్లకు మాత్రం ఎలాంటి ప్రత్యామ్నాయం మార్గాలు చూపకుండా లక్షలాది మంది ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,ఆర్టీవో అధికారులు రోజువారి వేధింపులు గురిచేస్తూ ఈ చలానా అపరాధ రుసుములు ఇలా అనేక రకాలుగా ఆటో డ్రైవర్లు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని పై సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఆటో డ్రైవర్ల భవిష్యత్తుపై తగిన నిర్ణయం తీసుకోవాలని చిన్ని రాజు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఎస్.కె హుస్సేన్ ఎం లక్ష్మయ్య వెంకటయ్య పోలయ్య చిన్న తదితరులు పాల్గొన్నారు..